RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 87 | శుక్రవారం, మే 3, 2024 | పేజీలు : 4

### 6న తెలంగాణకు ప్రియాంక గాంధీ

హైదరాబాద్: ఎన్నికల ప్రచారం నిమిత్తం కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ తెలంగాణకు రానున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాన్ని అనుసరిస్తూ కాంగ్రెస్ కీలక నేతలతో రాష్ట్రంలో ప్రచారాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగానే కాంగ్రెస్ కీలక నాయకురాలు ప్రియాంక గాంధీ తెలంగాణలో ప్రచారం చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే మే 6వ తేదీన తాండూరు పట్టణంలో భారీ సభను నిర్వహించేందుకు కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. కాగా, ప్రియాంక గాంధీ వరుసగా 6, 7, 8 తేదీల్లో తెలంగాణలో పలు నియోజకవర్గాల్లో ప్రియాంకగాంధీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

### నేను చెప్పింది తప్పని నిరూపిస్తే చంచల్‌గూడ జైలుకు వెళ్లేందుకు రెడీ

# రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలో నెలకొన్న మంచినీరు, విద్యుత్ కొరత విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫేక్ సర్క్యులర్ ట్వీట్ చేసి ఈ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ట్వీట్ చేసిన సర్క్యులర్ ఫేక్ కాదని నిరూపిస్తే చంచల్‌గూడ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని కేటీఆర్ సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

మార్చి 18వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ నోటీసులు జారీ చేశారు. నెల రోజుల పాటు హాస్టల్స్, మెస్‌లు మూసివేస్తున్నాం. తీవ్రమైన నీటి కొరత, విద్యుత్ సమస్య ఉందని, విద్యార్థులు హాస్టల్స్ ఖాళీ చేసి అధికారులకు సహకరించాలని చీఫ్ వార్డెన్ నోటీసులు ఇచ్చారు. దీన్ని వ్యతిరేకిస్తూ ఓయూ విద్యార్థులు ఉద్యమించారు. తమ గళాన్ని బలంగా వినిపించారు. పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్నాం.. మేం ఎక్కడికి పోం అని చెప్పారు. ధర్నా కూడా చేశారు. ధర్నాకు సంబంధించిన వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయని కేటీఆర్ తెలిపారు.

**కేసీఆర్ ట్వీట్‌తో రేవంత్ ఆగమాగం**

దాదాపు 11 రోజుల తర్వాత కేసీఆర్ తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా ఓయూ చీఫ్ వార్డెన్ జారీ చేసిన నోటీసులను, విద్యార్థుల ఆందోళనలను ట్యాగ్ చేస్తూ ఓయూలో కూడా మంచినీటి కొరత, విద్యుత్ కొరత ఉందని చెప్పి హాస్టళ్లను మూసివేస్తున్నారని పేర్కొన్నారు. ఈ రకంగా జరుగుతున్నప్పటికీ సీఎం, డిప్యూటీ సీఎం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తేటతెల్లమైంది. ఈ రాష్ట్రంలో అసమర్థ ప్రభుత్వం ఉంది. కనీసం మంచినీళ్లు, కరెంట్ ఇవ్వలేకపోతున్నారు అని కేసీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ 29న మ. 3.46కు ట్వీట్ చేస్తే.. వెంటనే చీఫ్ వార్డెన్‌కు రిజిస్ట్రార్ నుంచి షోకాజ్ నోటీసు జారీ అయింది. ఓయూలో నీటి, కరెంట్ కొరత లేదు.. హాస్టళ్లను, మెస్‌లను మూసివేస్తున్నట్లు ఎందుకు నోటీసులు ఇచ్చారో వివరణ ఇవ్వాలని చీఫ్ వార్డెన్‌కు నోటీసులు జారీ అయ్యాయి. ఇంకా విచిత్రంగా ఎస్పీడీసీఎల్ నుంచి ఇంకో నోటీసు.. ఎంత అజ్ఞానులంటే.. వైస్ ఛాన్స్‌లర్‌కు బదులుగా వైస్ చైర్మన్ అని రాశారు. మీరు(వీసీ) మిస్ గైడ్ చేశారు.. వెంటనే వివరణ ఇవ్వాలని ఎస్పీడీసీఎల్ వారు అడిగారు. విద్యుత్ కొరత లేదని చెప్పారు. ఇక తెల్లారి సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. కేసీఆర్‌ను చూస్తుంటే గోబెల్ పుట్టినట్టు ఉందన్నారు. 2023 మేలో కూడా ఇలాగే నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసుల్లో విద్యుత్, నీటి కొరత ప్రస్తావించినట్లు రేవంత్ రెడ్డి ఒక నోటీసు పెట్టి ఇరుక్కుపోయారు. సీఎం పెట్టిన నోటీసు కూడా ఫేక్ అని ఓయూ విద్యార్థుల నుంచి వందల మేసేజ్‌లు వచ్చాయని కేటీఆర్ తెలిపారు.



**ఇప్పుడు జైల్లో ఉండాల్సింది ఎవరు..?**

ఫోర్జరీ డాక్యుమెంట్ సృష్టించి.. పర్సనల్ ట్విట్టర్ ఖాతా నుంచి షేర్ చేశారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించాడు. చివరకు స్టాంప్ కూడా మార్చి చిల్లర ప్రయత్నం చేసిండు. ముఖ్యమంత్రి చేసిన వెధవ పనికి మా నాయకుడు క్రిశాంక్‌ను అరెస్టు చేశారు. 14 రోజుల రిమాండ్ కూడా విధించారు. ఇప్పుడు జైల్లో ఉండాల్సింది ఎవరు.. ఫోర్జరీ డాక్యుమెంట్ చేసిన ముఖ్యమంత్రా..? అది ఫేక్ సర్క్యులర్ అని, దాంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని ప్రజలకు తెలియజేసినా క్రిశాంక్‌నా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

### నేడు నుంచి యథావిధిగా గులాబీ దళపతి

# కేసీఆర్ రోడ్ షో



హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రోడ్‌షో శుక్రవారం నుంచి యథావిధిగా కొనసాగనున్నది. కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటలు పాటు వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. నిషేధం అమలులో ఉన్న సమయంలో బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్‌షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని చెప్పింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఎన్నికల సంఘం అధికారులు కేసీఆర్ బస్‌యాత్ర వద్దకు చేరుకొని ఉత్తర్వులు అందజేశారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు బుధవారం రాత్రి 8 గంటలకు ముందుగానే కేసీఆర్ ముగించుకొని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని నివాసానికి వెళ్లిపోయారు. షెడ్యూల్ ప్రకారం.. మహబూబాద్‌లో రోడ్‌షో నిర్వహించి.. వరంగల్‌లో బస చేయాల్సి ఉంది. వరంగల్ నుంచి తొమ్మిదో రోజు గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో రోడ్ షో నిర్వహించి.. వీణవంకలో బస చేయాల్సింది. ఎన్నికల సంఘం విధించిన గడువు ముగిసిన అనంతరం శుక్రవారం నుంచి కేసీఆర్ యథావిధిగా రోడ్‌షో నిర్వహించనున్నారు. శుక్రవారం 8 గంటల తర్వాత పెద్దపల్లి జిల్లా రామగుండంలో బస్‌యాత్ర కొనసాగించి.. అదే రోజు రాత్రి రామగుండంలోనే బస చేయనున్నారు. శనివారం జగిత్యాల జిల్లాలో రోడ్ నిర్వహించి.. అక్కడే బస చేస్తారు.

### కవితకు...

# మళ్లీ నిరాశే

హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఇడి, సిబిఐ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈ బెయిల్ పిటిషన్లపై ఈ నెల 6న తీర్పు వెలువరిస్తామని న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, కవిత బెయిల్ పిటిషన్లపై ఏప్రిల్ 22న కోర్టులో వాదనలు జరగ్గా, తీర్పును మే 2 గురువారంకు రిజర్వ్ చేసింది. గురువారం విచారణ సందర్భంగా మే 6వ తేదీకి తీర్పు రిజర్వ్ చేసింది. ఈ కేసులో కవితను మార్చి 15న ఇడి అరెస్ట్ చేయగా ఏప్రిల్ 11న సిబిఐ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలో ఆమె 2 బెయిల్ పిటిషన్లు వేశారు. ప్రస్తుతం ఆమె 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్నారు. ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఇరువర్గాలు తమ వాదనలు వినిపించాయి. 'మహిళగా కల్వకుంట్ల కవిత బెయిల్‌కు అర్హురాలు. ఆమె అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి సాక్ష్యం లేదు. కవిత అరెస్ట్‌కు సరైన ఆధారాలు లేవు.



ఆధారాలు లేకుండానే కవితను అరెస్ట్ చేశారు' అంటూ కవిత తరఫు న్యాయ వాది సింఘ్వి వాదించారు. ఇడి కస్టడీలో ఉండగానే ఎందుకు సిబిఐ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారని, అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదన్నారు. తమ రాజకీయ పార్టీకి కవిత స్టార్ క్యాంపెయినర్ అని, ఇప్పుడు ఆమె ప్రతిపక్షంలో ఉన్నారని వాదించారు.

### ప్రజ్వల్ రేవణ్ణపై...

# లుకవుట్ నోటీసు జారీ



కలబురగి(కర్నాటక): మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న హసన్‌కు చెందిన జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణపై లుకవుట్ నోటీసు జారీచేసినట్లు కర్నాటక హోం మంత్రి జి పరమేశ్వర గురువారం తెలిపారు. తాను విదేశాలలో ఉన్నందున సిట్ ఎదుట హాజరు కావడానికి మరో వారం రోజుల గడువు కావాలని ప్రజ్వల్ కోరడంపై స్పందిస్తూ 24 గంటలకు మించి సమయం ఇచ్చే నిబంధన ఏదీ లేదని విలేకరులతో మాట్లాడుతూ ఆయన స్పష్టం చేశారు. ప్రజ్వల్ విదేశాలకు వెళ్లిపోయినట్లు తెలిసిన వెంటనే లుకవుట్ నోటీసు జారీచేయడం జరిగిందని ఆయన చెప్పారు. లుకవుట్ నోటీసు గురించి పోర్టులు, విమానాశ్రయాలకు తెలియచేసినట్లు ఆయన చెప్పారు. మరో బాధితురాలు కూడా ముందుకు వచ్చి ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేసినట్లు హోం మంత్రి వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారని, ఈలోగా మరో బాధితురాలు కూడా ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఆమె గురించి వివరాలు వెల్లడించలేనని ఆయన చెప్పారు.

### రేవంత్‌రెడ్డిని కలిసిన...

# అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరిన తర్వాత గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితో పాటు ఇన్‌ఛార్జీ దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్యే కొమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇతర పార్టీ నేతలు ఉన్నారు. అనంతరం తాజాగా రాజకీయ పరిణామాలపై నేతలు వారు చర్చించినట్లు తెలిసింది. కాగా, లోక్ సభ ఎన్నికల వేళ ఇప్పటికే బిఆర్ఎస్ కీలక నేతలు వీడడంతో పార్టీ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది. తాజాగా కాంగ్రెస్‌లో చేరిన ఇంద్రకరణ్ రెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బలమైన నేత కారు దిగేయడం బిఆర్ఎస్‌కు కోలుకోలేని ఎదురుదెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీకి బుధవారం రాజీనామా చేసిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జీ దీపా మున్షీ సమక్షంలో బుధవారం హస్తం పార్టీలో చేరారు.

### అమిత్ షా ఫేక్ వీడియో..

# ఆరుగురు అరెస్ట్



న్యూఢిల్లీ: కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా వీడియో మార్ఫింగ్ కేసులో ఆరుగురిని హైదరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాంగ్రెస్ సోషల్ మీడియా హ్యాండిలర్స్ మన్నె సతీష్, నవీన్, తస్లీమాతో పాటు గీత, శివ, అస్మా ను గచ్చిబౌలి పోలీసులు అరెస్టు చేసి.. అనంతరం హైదరాబాద్ సీసీఎస్ పోలీసులకు అప్పగించారు. బీజేపీ నేత ప్రేమేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసుల నోటీసుల కంటే ముందే హైదరాబాద్ లో కేసు నమోదైంది.

# కూటమి అధికారంలోకి వస్తే పాలకొండను బంగారు కొండ చేస్తా : పవన్ కళ్యాణ్

**పాలకొండ :** సిక్కోలు యువత భగభగ మండే నిప్పుకణికలని.. తెగించి పోరాడాలని.. 1960లో బామిని మండలంలో దోపిడీదారుల దాష్టీకాలు తట్టుకోలేక ఉత్తరాంధ్ర యువత తిరగబడిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఆరోజులు మళ్లీ వస్తాయని జగన్‌కు చెప్పాలన్నారు. గ్రామం.. సంగ్రామంగా మారడానికి ఎక్కువ సమయం పట్టదని.. తప్పు జరిగినప్పుడు ఎదురించకపోతే మన భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు.. జై ఉత్తరాంధ్ర అంటే సరిపోదు.. అన్యాయం జరిగినప్పుడు తిరగబడాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో నిర్వహించిన వారాహి విజయయాత్ర సభలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రసంగించారు. ప్రసంగం మధ్యలో అక్కడే సీఎం జగన్ హోర్డింగ్ ఉండడాన్ని పవన్ కల్యాణ్ గమనించారు. ఆ హోర్డింగ్ పై జగన్ బొమ్మతో పాటు కలలు నిజం చేయడానికి జగన్ కోసం సిద్ధం అని రాసి ఉంది. కెమెరా అటు తిప్పండయ్యా అంటూ పవన్ ఆ హోర్డింగ్‌ను చూపించారు. కలలు నిజం చేయడానికి అంట మెగా డీఎస్సీ ఇచ్చి మీ కలలు నిజం చేశాడా? ఉపాధి అవకాశాలు కల్పించాడా? ఎస్టీ సబ్



ప్లాన్ ఇచ్చాడా? అంటూ ప్రశ్నించారు. మహా మల్లయోధుడు కోడి రామ్మూర్తి ఇక్కడి వీరఘట్టం నుంచే వచ్చారని, ఒంటి చేత్తో గొలుసులను తెంపేవారని పవన్ కీర్తించారు. ఇక్కడ కోడి రామ్మూర్తి స్ఫూర్తి ఉన్న యువత ఉన్నారు. కానీ జగన్ కానీ, ఇక్కడున్న వైసీపీ నేతలు కానీ యువతకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కావాలి అని అడిగారా? అని ప్రశ్నించారు. మరెందుకయ్యా ఆ పోస్టర్ సిద్ధం సిద్ధం అంటూ ఏం కలలు నిజం చేస్తాడు? అంటూ ధ్వజమెత్తారు.

### రాహుల్ గాంధీ...

# 'కాంగ్రెస్ ఢూండో యాత్ర' చేపట్టాల్సిందే: అమిత్ షా



న్యూఢిల్లీ: లోక్ సభ ఎన్నికలు 2024 కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొన్ని దశల ఎన్నికలు ముగిసిపోయాయు. ఏడు దశల ఎన్నికలు ముగిసిపోయాక జూన్ 4న ఓట్ల లెక్కింపు ఉండగలదు. అమేథి, రాయబరేలి లోక్ సభ సీట్ల నామినేషన్ ప్రక్రియ కూడా శుక్రవారం ముగిసింది. రాహుల్ గాంధీ, ప్రియాంక వాద్రా ఈ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. మొత్తం ఏడు దశల ఎన్నిక ప్రక్రియలో రెండు దశలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో జూన్ 4 తర్వాత రాహుల్ గాంధీ 'కాంగ్రెస్ ఢూండో యాత్ర' మొదలెట్టాల్సిందే అని కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శించారు.

గరుడ వార్త



## సంపాదకీయం

### తప్పు మీద తప్పు చేసుకుంటూ పోయారు!

సాంకేతికంగా, ఆర్థికంగా ఒక ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలు ఏమిటో పరిశీలించి, దానికి పెట్టుబడులు పెట్టాలన్న ఒక నిర్ణయానికి రావాలంటే అందుకు 'వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక' (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ – డీపీఆర్) అనేది ఎంతో ముఖ్యమైన డాక్యుమెంట్. విశ్వసనీయమైన డేటా, తగిన పరిశోధనలు, సాంకేతిక ఆర్థిక అంశాలపై సమగ్ర అధ్యయనాల తర్వాతనే ఈ డీపీఆర్‌ను రూపొందించాలి. ప్రాజెక్ట్ నిర్మాణంతో ఆశించిన లక్ష్యాన్ని సాధించాలంటే డీపీఆర్ విషయంలో అనవసరమైన హడావిడి చూపకూడదు. తగిన సమయాన్ని వనరులను కేటాయించాలి. అలా తయారు చేయబడిన విశ్వసనీయమైన డాక్యుమెంట్ తక్కువ మార్పులతో ప్రాజెక్ట్ పూర్తవటానికి, ఖర్చు దాటిపోకుండా ఉంటానికి సహాయపడుతుంది. కాళేశ్వరం డీపీఆర్ తయారీ బాధ్యతను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ వ్యాప్కోస్‌కు అప్పగించగా, దానిని తయారు చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి కేవలం నాలుగు నెలల సమయాన్ని మాత్రమే ఇచ్చింది. వ్యాప్కోస్ భారత ప్రభుత్వ జల్ శక్తి మంత్రిత్వ శాఖకు చెందిన సంస్థ అనీ, అందువల్ల వ్యాప్కోస్ చేసే ప్రతి పనికి కేంద్ర ప్రభుత్వ అనుమతి ఉంటుందనీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ చెప్తూ వచ్చింది. కానీ ఇది నిజం కాదు. వ్యాప్కోస్ ఒక ప్రభుత్వ రంగ సంస్థ. అది అన్ని వాణిజ్య సంస్థల మాదిరిగానే పని చేస్తుంది. మార్కెట్లో అదే కోవలోని ఇతర సంస్థలతో పోటీపడుతూ, పూర్తిగా వాణిజ్య ప్రాతిపదికన పనులు ఒప్పుకుంటుంది, ఒప్పందాలు చేసుకుంటుంది. వారు చేసే పని పూర్తిగా వారికీ, క్లయింట్‌కీ మధ్య జరిగిన ఒప్పందానికి, దాని నిబంధనలకు అనుగుణంగా ఉంటుందే తప్ప, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అనుమతి అంటూ ఏమీ ఉండదు. డీపీఆర్‌లో పేర్కొన్న ఏ అంశంలోనైనా డిజైన్, నిర్మాణ దశలో చిన్న చిన్న వివరాల్లో మార్పులు చేయవచ్చు. కానీ అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో ఏకంగా వాటి స్థానాన్ని (అక్షాంశాన్ని) అన్నారం 2.2కిలోమీటర్లు, సుందిళ్ల 5.4 కిలోమీటర్లు దిగువకు మార్చారు. అది కూడా నిర్మాణ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత! ఇది చాలా అసాధారణమైన మార్పు. ఎందుకంటే స్థలాలకు సంబంధించిన అన్ని పరిశోధనలు డీపీఆర్‌లో ఏ చోటున ప్రస్తావించారో అక్కడే జరుగుతాయి. కానీ ఈ కొత్త ప్రదేశాల్లో ఎలాంటి పరిశోధనలు జరగలేదు. కటాఫ్ వాల్స్ కోసం షీట్ పైల్స్ స్థానంలో సెకెంట్ పైల్స్ వచ్చాయి. ఈ రెండు బ్యారేజీలను నిర్మించదల్చుకున్న కొత్త ప్రదేశాలు నదీ పరీవాహక మట్టానికి దిగువన ఉండటం కూడా చాలా అసాధారణం. దీంతో అన్నారం బ్యారేజీ ఒడ్డున భారీగా ఇసుక మేటలు పేరుకు పోయాయి. మొత్తం మూడు బ్యారేజీలలో ప్రణాళిక దశలోను, నిర్మాణ దశలోను భౌగోళిక సాంకేతిక పరిశోధనల కోసం తవ్విన బోరు గుంతల సంఖ్య సిబిఐపి మార్గదర్శకాలు, ఇంకా బిఐఎస్ కోడ్‌ల ప్రకారం అవసరమైనదానికంటే చాలా తక్కువగా ఉంది. మేడిగడ్డ వద్ద సిబిఐపి మార్గదర్శకాల ప్రకారం ఎనభై ఐదు బోర్లు వేయాలి. కానీ కేవలం ఆరు బోర్లు మాత్రమే తవ్వారు. ఇంతకంటే దారుణమైన విషయం ఏంటంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల విషయంలో డీపీఆర్ దశలో చేపట్టిన బోర్ గుంతల పరిశోధనలు ఆ తర్వాత బ్యారేజీలు నిర్మించే చోటును మార్చేయటం వల్ల నిరుపయోగంగా మారాయి. దానితో నిర్మాణ సంస్థలు బోర్లు తవ్వినా అవి సరిపోలేదు. అసలు పునాది భూగర్భశాస్త్రం, అక్కడి భౌగోళిక అనిశ్చితిలోని వైవిధ్యాన్ని గుర్తించడానికి మూడు బ్యారేజీలకు నిర్వహించిన భౌగోళిక పరిశోధనల పరిధి ఎంత మాత్రం సరిపోదు. డిజైన్ కోసం డేటా ఇన్‌పుట్స్ అందుకోవడానికి సంబంధించి, మూడు బ్యారేజీలకు సంబంధించి జియోటెక్నికల్ డేటాలో లోపం ఉన్నట్లు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) ప్రస్తావించింది. డిజైన్ల తయారీకి సీడీవో నోడల్ ఏజెన్సీగా ఉండటం, డిజైన్ల తయారీకి తగిన డేటా లేకపోవడం తీవ్ర ఆందోళనకర విషయం. రేడియల్ గేటు దిగువన హైడ్రాలిక్ జంప్ రూపంలో నీటి శక్తి అణచబడుతుంది. బైటకు వెల్లువెత్తే నీటి శక్తిని తగ్గించే అమరిక కోసం 1:200 స్కేల్ మోడల్‌పై (ఆదర్శవంతంగా, తీసుకోవలసిన స్కేల్ 1:20) నిర్వహించిన అధ్యయనాలు 0.4 మీటర్ల వరకు సింగిల్ రేడియల్ గేటును తెరవడానికి షూటింగ్ ప్రవాహాలను (హైడ్రాలిక్ జంప్ స్వీప్ అవుట్ కండిషన్) సూచించాయి. మోడల్‌లో షూటింగ్ ప్రవాహాలు 0.4 మీటర్ల కంటే ఎక్కువగా ఉన్నాయని గమనించారు. పక్కనే ఉన్న బే లను తెరవడం ద్వారా వాటిని అణిచివేశారు. 0.5 మీటర్ల గేటు తెరవడానికి గమనించిన షూటింగ్ ప్రవాహాలు పక్కనే ఉన్న బే ఓపెనింగ్‌ను తెరవడం ద్వారా అణచివేయబడినట్లు కనుగొనబడింది. అదేవిధంగా, 0.8 మీటర్ల ఓపెనింగ్ కోసం గమనించిన షూటింగ్ ప్రవాహాలను మోడల్‌లో పక్కనే ఉన్న బేలను తెరవడం ద్వారా అణచివేయవచ్చు. ఈ మోడల్ స్టడీస్‌ను హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ ఇంజనీరింగ్ రిసెర్చ్ లెబోరెటరీస్ (టీఎస్‌ఈఆర్ఎల్) నిర్వహించింది. కానీ అవసరమైన స్థాయిలో మోడలింగ్ చేయడానికి, అన్ని కండిషన్లను నెరవేర్చడానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలు టీఎస్ఇఆర్ఎల్‌కు లేవు.

# రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ

### - మేడ్చల్ మల్కాజ్గిరి ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్




**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** పారదర్శకంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున అదనంగా , బ్యాలెట్ యూనిట్ల యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని వీసీ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డి ఆర్ ఓ హరిప్రియ లతో కలసి జిల్లా ఎన్నికల అధికారి మల్కాజిగిరి జిల్లాలో మొదటి రాండమైజేషన్ లో 3029 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరగగా, నామినేషన్ల ప్రక్రియ అనంతరం 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున అదనంగా బ్యాలెట్ యూనిట్లు యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఈవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టామని అన్నారు. జిల్లాలోని మేడ్చల్ ,మల్కాజ్గిరి, కుకట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ ఐదు నియోజకవర్గాలలో గల 2425 పోలింగ్ కేంద్రాలకు గాను ఆన్ లైన్ ద్వారా బ్యాలెట్ యూనిట్లు యంత్రాలను కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న మేడ్చల్ నియోజకవర్గం పరిధిలో 591 పోలింగ్ కేంద్రాలకు 738 బ్యాలెట్ యూనిట్లు, కేటాయించగా, మల్కాజ్గిరి నియోజకవర్గానికి 418 పోలింగ్ కేంద్రాలకు 522 బ్యాలెట్ యూనిట్లు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో 592 పోలింగ్ కేంద్రాలకు740 బ్యాలెట్ యూనిట్లు, కుకట్ పల్లి, నియోజకవర్గం పరిధిలో 417 పోలింగ్ కేంద్రాలకు 521 బ్యాలెట్ యూనిట్లు, , ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో 407 పోలింగ్ కేంద్రాలకు 508 బ్యాలెట్ యూనిట్లు, మొత్తం 3029 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగింది. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆన్ లైన్ విధానం ద్వారా పారదర్శకంగా ర్యాండంమై జేషన్ నిర్వహించి కేటాయించడం జరిగిందన్నారు. మొదటి సప్లమెంటరీ ర్యాండమైజేషన్ కు సంబంధించిన హార్డ్ కాపీలు, సాఫ్ట్ కాపీలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ






**శామీర్ పేట, (గరుడ వార్త) :** కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ అని చేతల పార్టీ కాదని తేలిపోయిందని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రం మూడు చింతలపల్లి, శామీర్ పేట మండలం పొన్నాల గ్రామాల్లో మల్కాజ్గిరి బీ ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తానన్న హామీలు ఒకటి సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓట్లు వేస్తే ముంచేస్తారని తెలిపారు. రాష్ట్రానికి బీజేపీ చేసింది ఏమీ లేదని చెప్పారు. రాష్ట్రంలోని గ్రామాలు, పల్లెలు, పట్టణాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపిస్తే మన నియోజకవర్గం అభివృద్ధికి పోరాటం చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. హెూటల్లో దోశలు వేస్తూ వినూత్నంగా ప్రచారం చేశారు. పొన్నాల గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్, మురళి గౌడ్, నాగరాజు, విష్ణువర్ధన్ రెడ్డి, జాం రవి, గౌస్ పాషా, మంద స్వామి, నీరజ్ గౌడ్, శంకర్, సతీష్ రెడ్డి, కలికోట ప్రభాకర్, రమేష్, మౌనిక, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనఖీ నిర్వహించిన ఎన్నికల పరిశీలనధికారి





**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఎన్నికల పరిశీలన అధికారి, ఐఏఎస్ డాక్టర్ ప్రియాంక శుక్ల పలు పోలింగ్ కేంద్రాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ఏర్పాట్లను సక్రమంగా నిర్వర్తించాలని స్థానిక ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. శామీర్ పేట మండలంలోని తుర్కపల్లి, శామీర్ పేట, లాల్ గడి మలక్ పేట పోలింగ్ కేంద్రాలను సందర్శించి కనీస వసతులను పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిధిలోని బిఎల్ఓ లను ఓటర్ స్లిప్ ల పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎన్నికల అధికారులకు, బిఎల్ఓ లకు పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ఏర్పాట్లపై తగు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహసిల్దార్ యాదగిరిరెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కుమార్, బి ఎల్ ఓ లు పాల్గొన్నారు.

# మోడీ కార్మిక చట్టాలను కాలరాస్తున్నారు గద్దదించక తప్పదు : సయ్యద్ అజీజ్ పాషా




**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఎంతో పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాల రాస్తున్న మోడీ ప్రభుత్వాన్ని కార్మిక వర్గం గద్దదించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాషా పిలుపునిచ్చారు. గురువారం శామీర్ పేట మండల పరిధిలోని లియోనియా రిసార్ట్ లో లియోనియా ఎంప్లాయ్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎన్. బాల మల్లేష్ అధ్యక్షతన మేడే సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అజిత్ పాషా మాట్లాడుతూ దేశంలో మోడీ గత పది సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక విధానాలను ఆలంబిస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో కార్మిక హక్కులను కాలరాస్తూ చట్టాలను తీసుకు వస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య ఉద్యమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, లియోనియా ఎంప్లాయ్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు బాల మల్లేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామని పది సంవత్సరాలయిన ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన నల్ల చట్టాలను తెచ్చి వ్యవసారంగాన్ని సంక్షోభంలోకి నెట్టివేసిందని ఆరోపించారు. మేడే సందర్భంగా మతోన్మాదం, మనువాదం కు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవిచంద్రన్, మహిళ సమైక్య జిల్లా కార్యదర్శి లక్ష్మి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సహదేవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాములు గౌడ్, శామీర్ పేట మండల సిపిఐ కార్యదర్శి నరేంద్ర ప్రసాద్, లియోనియా ఎంప్లాయ్ యూనియన్ నాయకులు వెంకటేష్, రామకృష్ణ రాజు, అజయ్, శ్రావణి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురక పోతే...

# ఇక బానిసత్వమే



**సిద్దిపేట:** మెదక్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలవాలని.. మొదటిసారిగా కేసీఆర్ గడీలను బద్దలు కొట్టే అవకాశం వచ్చిందని అన్నారు. గత 45 ఏళ్లగా సిద్దిపేటను మామ, అల్లుడు పట్టి పీడిస్తున్నారని అన్నారు. మామా, అల్లుడి నుంచి సిద్దిపేటకు విముక్తి కల్పించడానికి వచ్చామని.. సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసత్వం వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సిద్దిపేటలో రేవంత్ రెడ్డి మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్, హరీశ్ రావు, మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. కలెక్టర్ గా ఉన్నప్పుడు వెంకట్రామిరెడ్డి వందల ఎకరాలు కొల్లగొట్టారని అన్నారు.

గరుడ వార్త

శుక్రవారం, మే 3, 2024

## పరవాడ గ్రామంలో వైస్సార్సీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పైల, చుక్కా

– ప్రచారంలో పాల్గొన్న వైకాపా నాయుకులు, కార్యకర్తలు

**పరవాడ:** మండల కేంద్రమైన మేజర్ పంచాయతీ పరవాడ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు, పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ప్రచారం లో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయుకులు మాట్లాడుతూ ప్రతి గడప వద్దకు వెళ్లగా తమకు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో మేలు జరిగిందని చెప్పుకొచ్చారు. పెందుర్తి వై.ఎస్.ఆర్.సి.పి అసెంబ్లీ అభ్యర్థి గా అన్నంరెడ్డి అదీప్ రాజ్ ను, అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న బూడి ముత్యాల నాయుడు మే 13 న జరగబోయే ఎన్నికల్లో ఎంపీ, ఎమ్మెల్యే ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. పేద ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం వైయస్సార్ పార్టీ అని, ప్రతి పేదవాడికి అనునిత్యం పథకాలు అందించి ఆదుకుంటున్న ప్రభుత్వం వైయస్సార్ ప్రభుత్వం. మీ కుటుంబంలో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి అని అభ్యర్థించిన ఏకైక నాయకుడు మన జగనన్న అని ఈసారి కూడా మన ఎమ్మెల్యే అభ్యర్థి అదీప్ రాజ్ గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. సమస్యలు ఉంటే అదీప్ రాజ్ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల వద్దకు వెళుతుంటే జగన్మోహన్ రెడ్డి దయవల్ల మాకు చాలా పథకాలు వచ్చాయంటూ లబ్ధి దారులు ఎదురు వచ్చి చెప్పడం ఎంతో ఆనందం ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జేసీస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు,పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు,మాజీ ఉప సర్పంచ్,వార్డు మెంబెర్ పోతల అప్పలనాయుడు,పరవాడ వార్డు మెంబెర్ లు వర్రీ పైడం నాయుడు, పైల హరీష్, వర్రీ లక్ష్మి, పైల వెంకటరావు, వై.సి.పి ముఖ్య నాయకులు రొంగలి అప్పలనాయుడు,చీపురుపల్లి శ్రీనివాసరావు, వైస్సార్ట్యూసీ జనరల్ సెక్రెటరీ పైల పైడం నాయుడు, వర్రీ భాస్కరరావు, చుక్క అప్పల నాయుడు, చుక్క గోపి, బొడ్డు బుజ్జి, రెడ్డి రామారావు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## కర్ణాటకలో సెక్స్ స్కాండల్ దుమారం

**బెంగళూరు:** ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో గత కొన్ని రోజులుగా కర్ణాటకలో సెక్స్ స్కాండల్ కేసు దుమారం రేగుతోంది. మాజీ ప్రధాని మనువడు, జేడీ(ఎస్) ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ మీద లైంగిక ఆరోపణలు వెల్లువెత్తడమే కాకుండా దానికి సంబంధించిన ఆధారాలు బయటకు వచ్చాయి. ఇతని మీద కేసులు కూడా నమోదయ్యాయి. దీంతో ఈ విషయాన్ని కర్ణాటక ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ప్రజ్వల్ కేసుకు సంబంధించి ప్రత్యేక సిట్ బృందాన్ని నియమించింది. ఇప్పటికే ఇతన్ని జేడీ (ఎస్) పార్టీ ను బహిష్కరించారు. దానికి తోడు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో అతను పాల్గొనకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడు తాజాగా ఇతని మీద లుక్ అవుట్ నోటీసులు ఆరీ చేశారు. లైంగిక ఆరోపణలు బయటకు వచ్చిన తర్వాత ప్రజ్వల్ జర్మనీ పారిపోయాడు. అందుకే ఇప్పుడు సిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని ఇమ్మిగ్రేషన్ పాయింట్లకు లుక్ అవుట్ నోటీసులు పంపించింది.ప్రజ్వల్ రేవణ్ణను ఇండియా తిరిగి రప్పిస్తామని చెబుతోంది కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం. ఇప్పటికే అక్కడి ప్రభుత్వం ఐపీఎస్ బి.కె.సింగ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. దీంట్లో ఇద్దరు మహిళా ఎస్పీలు కూడా ఉన్నారు. ప్రజ్వల్ సెక్స్ స్కాండల్ కేసులో ప్రభుత్వం జోక్యం చేసుకోదని చెప్పేసింది. ఇక సిట్ టీమ్ వీడియోలకు సంబంధించిన పెన్‌డ్రైవ్‌లను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకొని ఫోరెన్సిక్ విభాగానికి పంపుతారు. మిగిలిన ఆధారాలను సేకరిస్తారు. వీటిల్లో కనుక నిజాలు నిరూపితం అయితే ప్రజ్వల్‌ను సిట్ టీమ్ ఇండియా తీసుకు వస్తుంది. అయితే ఈ కేసును ఏళ్ల ఏళ్ళు సాగదీయకుండా తొందరగా విచారణ జరిగేలా ఆదేశాలు జారీ చేశామని చెప్పారురాష్ట్ర హోంమంత్రి జి.పరమేశ్వర. అంతేకాదు ఈ కేసులో అవసరమైతే బాధితులు, ఫిర్యాదుదారులకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని తెలిపారు.

## శంషాబాద్ లో మళ్లీ చిరుత

**హైదరాబాద్:** శంషాబాద్ ఎయిర్ పోర్టులో చిరుత పెద్ద సమస్యగా తయారయింది. ఐదు రోజులుగా అక్కడే తిరుగుతోంది కానీ పట్టుకుందామంటే చిక్కడం లేదు. ఈరోజు రన్‌వే సమీపంలో ఏర్పాటుచేసిన ట్రాప్ కెమెరాలకు మళ్ళింది చిక్కింది చిరుత. 6 రోజుల క్రితం కూడా ఎయిర్‌పోర్ట్ రన్‌వేపైనే కనిపించింది. అప్పటి నుంచి దాన్ని పట్టుకుందామని ఎయిర్ పోటర్ సిబ్బంది ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆపరేషన్ చిరుత పేరుతో ప్రత్యేక బృందాలు కూడా వచ్చాయి. అయినా కూడా 6 రోజుల నుంచి చిక్కకుండా అధికారులకు ముప్పు తిప్పలు పెడుతోంది. చిరుతను బంధించేందుకు రోజురోజుకూ అటవీశాఖాధికారులు బోన్ల సంఖ్యను పెంచుకుంటే వెళుతున్నారు. ఆరు రోజులుగా చిరుత ఎయిర్ పోర్ట్ సిబ్బంది కి , ప్రత్యేక బృందాలకు చిక్కడమే లేదు. ఇప్పటికే 5 బోన్లు, 25 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినప్పటికీ అది మాత్రం తప్పించుకుంటోంది. అన్ని ట్రాప్ కెమెరాల్లో చిరుత ఉన్నట్టు కనిపిస్తోంది. దానికి తోడు చిరుతను పట్టుకోవడానికి బోనులో మేకను ఎరగా కూడా వేశారు. అయితే అది మాత్రం చాలా తెలివిగా బోను వరకు వస్తోంది కానీ అందులోకి దూరడం లేదు. మేకను చూసి కూడా లోపలికి రావడం లేదని అధికారులు చెబుతున్నారు. ఒకే ప్రాంతంలో తిరుగుతోంది కానీ ట్రాప్‌కు మాత్రం దొరకడం లేదు.ఎయిర్‌పోర్టు పక్కన చెట్ల మధ్యలో చిరుత దాక్కుని ఉందని అటవీశాఖ ప్రత్యేక బృందాలు చెబుతున్నాయి. చిరుతను బంధించేందుకు 5 బృందాలుగా అధికారులు గాలిస్తున్నారు. ట్రాప్ కెమెరా విజువల్స్ ఆధారంగా పులి సంచరిస్తున్న 2 ప్లేసులు గుర్తించారు.ఎక్కడి నుంచి ఎక్కడి వరకు వెళ్తుందో నిఘా వేశారు. దాని బట్టి ఇవాళ కచ్చితంగా చిరుతను పట్టుకుంటామంటున్నారు ఫారెస్ట్ అధికారులు.


# విద్వేషంతో విజయం సాధించలేరు...!



భారత పార్లమెంటుకు ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికలను బయటినుంచి చూసేవాళ్ళు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వేడుకగా అభివర్ణిస్తుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి మాత్రం ఎన్నికలు ఒక సార్వత్రిక ఉత్సవంగా గాక వివాదాలు వేదికగా మారుతున్నాయి. జరుగుతున్న ప్రచారం, ప్రసారమాధ్యమాల్లో చర్చలు, వాదోపవాదాలు చూస్తుంటే దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడినట్టు కనిపిస్తోంది. ముఖ్యంగా మొదటి దశ పోలింగ్ ముగిసిన తర్వాత, దేశంలో దశాబ్దం పాటు అధికారంలో ఉండి ప్రజలను కట్టడి చేసిన బీజేపీ ఉన్నట్టుండి ఎన్నికల ఎజెండా మార్చివేయడం ఇప్పుడు దేశాన్ని కలవరపెడుతోంది. భిన్నత్వానికి ప్రతీకగా చెప్పుకునే దేశాన్ని ఏకత్వ దిశగా మలిచేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ఇంతకాలం 'జాతీయవాద' ముసుగులో లోపాయికారిగా ఉన్న హిందూత్వను ఇప్పుడు ప్రధాన ఎజెండాగా చేసుకుని ఆ పార్టీ ప్రచారం చేస్తోంది. ప్రజల మధ్య మత ప్రాతిపదికన విభజన రేఖ గీసి మరీ వేరు చేయాలని చూస్తోంది. నిజంగానే ఎన్నికల సభలు, రోడ్ షోలు ఇప్పుడు విద్వేష విష ప్రచారాల వీధులుగా మారిపోతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో సాధారణంగా ఎన్నికల ప్రచారం ప్రజలకు తాము ఏమి చేశాం, ఏమి చేస్తాం అనే అంశాల ప్రాతిపదికన జరగాలి. అధికారంలో ఉన్న పార్టీ తాము గతంలో చేసిన పనులను, ప్రజలకు జరిగిన మేలును వివరిస్తే ప్రతిపక్ష పార్టీలు తాము భిన్నంగా ఏమి చేయాలని అనుకుంటామో చెప్పాలి. కానీ ఇందుకు భిన్నంగా ఇప్పుడు ప్రజల ఆలోచనలను విద్వేషం వైపు మలిచే విధంగా ప్రచారం జరుగుతోంది. దానికి ప్రధానమంత్రి ప్రసంగాలు కారణం కావడం చాలామందిని కలవరపెడుతోంది. నరేంద్ర మోదీ రాజస్థాన్ ప్రచారంలో ముస్లింల మీద మొదలుపెట్టిన దాడి గురించి దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైంది. కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా విమర్శించాల్సింది పోయి, ఆ పార్టీని అడ్డం పెట్టుకుని మోదీ ముస్లిం ప్రజల పట్ల అక్కసు వెళ్లగక్కుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దేశ ప్రజల సంపద వివరాలు సేకరించి, దానిని ముస్లింలకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి, చొరబాటుదారులకి పంచుతారు అని మొదలైన ఈ దాడి మూడు రోజుల్లో ముస్లిం రిజర్వేషన్లు, షరియా, పర్సనల్ లా వంటి విషయాల ప్రస్తావన దాకా వచ్చింది. అవి ఎన్నికల్లో చర్చకు రావడం తప్పు కాదు, ఆయన తమ ప్రభుత్వ విధానాన్ని, పార్టీ సిద్ధాంతాన్ని ప్రకటిస్తే అభ్యంతరం ఉండదు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీ మీద నిందలు వేసే పనికి పూనుకున్నారు. కాంగ్రెస్ వస్తే హిందువులకు రక్షణ ఉండదు అంటూ ఒక అడుగు ముందుకేసి హిందూ మహిళల తాళిబొట్లకు కూడా రక్షణ ఉండదు అనేదాకా వెళ్లారు. ఇది నిజానికి తీవ్ర ఆరోపణ. ఒక ప్రధానమంత్రి స్థాయికి తగని నిరాధారపూరిత నింద. సాధారణ ప్రజలు, మహిళల భావోద్వేగాలను రెచ్చగొట్టి కలవరపెట్టే మాట. అలా ప్రధాని మాట్లాడిన మాటలు ఎన్నికల ప్రవర్తనా నియమావళికి మాత్రమే కాదు మౌలికంగా ఈ దేశ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం, నైతికంగా ఒక ప్రధాన మంత్రి స్థాయికి తగనిది. ఈ వ్యాఖ్యల పట్ల మోదీజీ కనుసన్నల్లో ఉన్న జాతీయ మీడియా సన్నాయి నొక్కులు నొక్కుతున్నా ప్రపంచ వ్యాప్తంగా అన్ని మీడియా సంస్థలు ఆందోళన చెందుతూ కథనాలు ప్రచురించాయి. ప్రజల మధ్య ఇటువంటి విభజనరేఖ గీసి ఓట్లు రాబట్టుకోవడం ప్రజాస్వామ్యానికి, భారతదేశ భవిష్యత్తుకు మంచిది కాదని హితవు పలుకుతున్నాయి. తానే విశ్వగురువునని నమ్ముతున్న మోదీకి ఇప్పుడు ఈ హితవచనాలు చెవికెక్కేలా లేవు. బీజేపీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఆ పార్టీ మౌలిక సిద్ధాంతాల నుంచి దూరమవుతూ వచ్చింది. 'సమష్టి' నాయకత్వం స్థానంలో కేంద్రీకృత, ఏకవ్యక్తి ఆరాధనకు మళ్లింది. బీజేపీ మాతృక అయిన జనసంఘ్ నుంచి వారసత్వంగా వచ్చిన జాతీయవాదంతో కూడుకున్న సమగ్ర మానవతావాదం తన సిద్ధాంతంగా ప్రకటించుకుంది. ప్రజలను విడివిడిగా కులాలు మతాలతో కూడిన వ్యక్తులుగా కాకుండా సమాజంలో, దేశంతో భాగస్వామిని చేసి ఆర్థికాభివృద్ధిలో భాగం చేసి సమష్టి శక్తిగా మార్చే సమగ్ర అభివృద్ధి తమ సైద్ధాంతిక సారంగా ప్రకటించుకుంది. అలాగే సర్వ ధర్మ సంభావ్యతతో కూడుకున్న గుణాత్మక లౌకిక వాదం తమ విధానమని, సర్వ మతాలకు సమానమైన గౌరవం కల్పించే 'సర్వ పంథా సమభావం' తమ మౌలిక విలువ అని ప్రకటించుకుంది. గాంధీ ప్రతిపాదించిన సామ్యవాదం, సమరస సమాజం తమ ఆచరణగా పేర్కొంది. ఈ అంశాలతో ఎవరికీ పేచీ లేదు. కానీ ఈ సారి మాత్రమే గెలవడానికి భారతీయత అనే వసుధైక కుటుంబ భావన నుంచి దేశమంతా మోదీ కుటుంబం అని చెప్పుకునే స్థితికి చేరుకుంది. గత ఐదేళ్లుగా ఆ పార్టీ తన సిద్ధాంతాలను, సమష్టి నాయకత్వాన్ని పక్కనపెట్టి మోదీని మహిమాన్వితుడిగా, మహా పురుషుడిగా, విశ్వగురువుగా మార్చి ప్రచారం చేస్తూ వస్తోంది. అదే పద్ధతిలో మోదీ వేషభాషలను, హావభావాలనూ మార్చివేసి నిజంగానే ఆయనే రక్షకుడు అని నమ్మించే స్థాయికి తీసుకు వచ్చారు. ఇప్పుడు దేశంలో కొందరు అలా నమ్ముతున్నారు కూడా. ఇక్కడి వరకు పేచీ లేదు. కానీ ఈ ఐదేళ్లలో మోదీ చాలావరకు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని ప్రజాస్వామ్య సూత్రాలకు విఘాతం కలిగిస్తున్నాడనే విమర్శ ఉంది. నోట్ల రద్దుతో మొదలై కశ్మీర్, రైతాంగ ఉద్యమాలు, పౌరసత్వ చట్టాలు, కోవిడ్ కేర్, లాక్‌డౌన్ ఇట్లా అనేక నిర్ణయాలు విమర్శలకు కారణం అయ్యాయి. అలాగే పార్లమెంటులో చర్చకు తావులేకుండా, ప్రతిపక్షాల మాటకు విలువ లేకుండా అన్ని నిర్ణయాలు ఏకపక్షంగానే తీసుకున్నాడని, ప్రజాభిప్రాయానికి విలువలేకుండా చేస్తూ దేశాన్ని హిందుత్వ వైపు నడిపిస్తున్నాడనే విమర్శలను ఆయన పెద్దగా పట్టించుకోలేదు. దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకత్వ క్షీణత కూడా కారణం అయ్యింది. రాహుల్ గాంధీ యాత్రలు, ప్రసంగాలతో స్పష్టమైన ప్రజల గొంతుకగా నిలబడుతున్నా ఆయన ఈ పదేళ్ల కాలంలో తమ పార్టీకి నాయకుడిగా ఎదగలేక పోయాడు, సీనియర్లను కలుపుకుపోయి, కాపాడుకోలేకపోయాడు. బీజేపీకి పరిపూర్ణ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని మలచలేకపోయాడు. అలాగే ఇండియా కూటమికి సరైన దిశ చూపించడంలో కూడా విఫలం అయ్యాడు. అయినప్పటికీ రాహుల్ దేశంలో ఒక కొత్త సమష్టి వాదానికి ప్రతినిధిగా ఎదుగుతున్నాడు. భిన్నత్వంలో ఏకత్వం ప్రధానం అని ఆయన దళితులు, ఆదివాసులు, ముస్లింలు, ఇతర మైనారిటీలతో మమేకం అవుతూ సామూహిక రాజకీయాలను ప్రతిపాదిస్తున్నాడు. రాహుల్ వెంట నడిచే మేధావులు, పౌర సమాజం, ప్రజా సమూహాల సంఖ్య ఈ ఐదేళ్లలో పెరిగింది. వారిని తుకుడే తుకుడే గ్యాంగ్ అనో, అర్బన్ నక్సల్స్ అనో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నా రాహుల్ గాంధీ పట్ల సమాజంలో కొంత సానుభూతి, కొంత గౌరవం పెరిగినట్టుగా బీజేపీ భావిస్తోంది. నిజానికి మోదీ ఈ ఎన్నికల సందర్భంగా ఆదిలాబాద్‌లో చేసిన తొలి ప్రసంగంలో ఈ దేశమంతా తన పరివారమని, దేశంలో ఉన్న 140 కోట్లు తన కుటుంబ సభ్యులని అన్నారు. ఇది మంచి పరిణామమని, దేశ ప్రధాని కుల మత జాతి విబేధాలు లేకుండా మాట్లాడాడని అంతా భావించారు. కానీ తొలి విడత పోలింగ్ తరువాత ఆయన మనసు మారింది, మాట కూడా మారింది. అనుకున్న మేరకు అనుకూల వాతావరణం కనిపించకపోవడంతోనే మోదీ, ఆయన పార్టీ ప్రతికూల అంశాలను లేవనెత్తుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. నిజానికి రాజకీయ వ్యవస్థ అదుపుతప్పినప్పుడు దానిని దారికి తెచ్చే ఆయుధం ఓటు అని నమ్మి దేశంలో ఓటు హక్కు సార్వత్రికం కావాలని కలలుగన్న మొట్టమొదటి భారతీయుడు డా. బాబాసాహెబ్ అంబేడ్కర్. 1919లోనే యువ అంబేడ్కర్ బ్రిటిష్ అధికారులను కలిసి భారత దేశంలో కులం, మతం, సంపద, ఆడ, మగా అనే తేడా లేకుండా పౌరులందరికీ ఓటు హక్కు ఉండాలని వాదించారు. ఓటు హక్కు ద్వారా ప్రజలకు సమానమైన, విలువ, గౌరవం, గుర్తింపు లభిస్తాయని ఆయన గట్టిగా నమ్మారు. అదే ప్రజాస్వామ్యానికి పునాది అవుతుందని కూడా విశ్వసించారు. ఆ మేరకు భారత రాజ్యాంగాన్ని ఒక బలమైన అస్త్రంగా దేశానికి అందించారు. రాజ్యాంగం ప్రకారం భారత పౌరులందరికీ సమాన హక్కులు, గౌరవం, గుర్తింపు ఉంటాయి. దేశంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, అంతరించిపోతున్న ఆలోచించే స్వేచ్ఛను, భావప్రకటన స్వాతంత్ర్యాన్ని, మన విశ్వాసాలను కాపాడుకునే అవకాశాలను రాజ్యాంగం హామీ ఇచ్చింది. ఇప్పుడు రాజకీయ పార్టీలు మనుషులందరికీ సమాన గౌరవం, సమాన విలువ, సమాన ప్రాతినిధ్యం ఇవ్వగలిగే వ్యవస్థలను, పటిష్టమైన పరివారాన్ని నిర్మించాలి తప్ప విద్వేషాలను రగిల్చి విడదీయ రాదు. ఇంకా కులాల, మతాల పేరుతో వైషమ్యాలు పెంచి పోషించుకుంటూ విభజన రేఖలు గీసుకుంటూపోతే పరివారమే కాదు, దేశం కూడా నిలదొక్కుకోలేదు. ఈ పరిస్థితుల్లో ప్రజలు విజ్ఞతతో వ్యవహరించాలి.

## రాహిల్‌ను అరెస్ట్ చేయొద్దు

## హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రాహిల్‌ను రెండు వారాల వాటు అరెస్టు చేయకుండా ధర్మాసనం స్టే విధించింది. గతంలో రాహిల్‌కు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సవాల్ చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులు అపీల్‌కు వెళ్లారు. ఈరోజు (మంగళవారం) పోలీసుల పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. రాహిల్ తరపు న్యాయవాది కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండు వారాల పాటు రాహిల్‌ను అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. కారుపై స్టిక్కర్ ఆధారంగా మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు చెందినదిగా గుర్తించిన పోలీసులు.. ప్రమాద సమయంలో కారులో షకీల్ కొడుకు రాహిల్, స్నేహితులు ఆఫ్నాన్, మాజ్ ఉన్నట్లు నిర్ధారించారు. అయితే అనూహ్యంగా కారు తానే నడిపాను అంటూ ఆఫ్నాన్ అనే యువకుడు పోలీసులకు లొంగిపోయాడు. అయితే గతంలో రాహిల్‌ను తప్పించేందుకు కొందరు పోలీసులు ఉన్నతాధికారులు ప్రయత్నం చేసినట్లు కూడా సమాచారం. మరోసారి ఈ కేసును రిఓపెన్ చేసిన పోలీసులు.. బాధితుల నుంచి మళ్లీ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. రాహిల్ తరపు న్యాయవాది కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు.

# అంతా... కల్తీమయం....!

### – విషతుల్యమవుతున్న నిత్యావసర వస్తువులు

### – నూనె, పండ్లు, పాలు కూడా నాసిరకమే



**సిద్దిపేటరూరల్ :** బియ్యం పిండికి రంగు కలిపితే అది పసుపు... పాల పొడిలో నీళ్లు కలిపితే చిక్కటి పాలు.. అరటి కాడ గుజ్జుతో అల్లం వెల్లుల్లి పేస్టు, రసాయనాలు రుద్దితే నిగనిగలాడే పండ్లు, నాణ్యతలేని నూనెతో బిర్యానీ, నూడిల్స్.. నాన్‌వెజ్ వేపుళ్లు అబ్బో.. ఇలా చెప్పుకుంటే పోతే కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుగా ఉంది. ఇదంతా సిద్దిపేట జిల్లాలో చాలాచోట్ల జరుగుతున్న కల్తీ వ్యవహారం. కొందరు వ్యాపారులు అత్యాశకు పోయి కల్తీ సరుకులు తయారు చేస్తు జేబులు నింపుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆకర్షణీయమైన ప్యాకింగ్‌తో కల్తీవస్తువులను ప్రజలకు అంటగడుతున్నారు. నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల కూడా ఇందుకు కారణం. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు మార్కెట్‌లో విక్రయించే నిత్యావసర వస్తువులను తరుచూ తనిఖీలు చేపట్టి నమూనాలను సేకరించాల్సి ఉంటుంది. ప్రతీ వస్తువు నాణ్యతా ప్రమాణాలను పరిశీలించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో నెలకు కనీసం ఆరు నమూనాలు తీసి ఎఫ్ఎసఎల్ (ఫుడ్ సేఫ్టీ ల్యాబొరేటరీకి) పంపించాల్సి ఉంటుంది.
అక్కడి నుంచి వచ్చే నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదులు వెల్లువెత్తిన సమయంలో మినహా అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. నామమాత్రంగా నమూనాలు సేకరించినా.. వాటి ఫలితాలు వచ్చేసరికి కేసు నీరుగారిపోతుంది. జిల్లా కేంద్రంగా మారిన తర్వాత సిద్దిపేటలో హెూటల్ కల్చర్ బాగా పెరిగింది. ఏ చిన్న సందర్భమైనా హెూటల్‌లో విందు చేసుకోవడం అధికమైంది.

# తిరుపతిలో కనిపించని పాత నేతలు.....




**తిరుపతి :** ఉమ్మడి చిత్తూరు జిల్లా అనగానే పలువురు రాజకీయ నేతలు గుర్తుకు వస్తారు. ఇక్కడ నుంచే ఎంతో మంది ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా సేవలు అందించారు. ఇక్కడ నుంచి రాష్ట్రమే కాదు కేంద్ర స్థాయిలో ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలాంటి జిల్లాలో అప్పుడు సీనియర్ నాయకులు నేడు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కొందరు వారసులు రాజకీయాలపై ఆసక్తి చూపినా, వారికి ఆశించిన స్థాయిలో సత్ఫలితాలు రాకపోవడంతో నిరాశ చెంది రాజకీయాలకు దూరంగా ఉన్నారు. చదలవాడ కృష్ణమూర్తి 1973లో కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా చేశారు. 1981లో నాయుడుపేట సర్పంచ్‌గా గెలిచారు. ఈ క్రమంలో 1994లో తిరుపతి నుంచి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశించారు, కానీ పలు కారణాలతో శ్రీకాళహస్తి నుంచి పోటీ చేసి ఓడిపోయారు. చదలవాడ కృష్ణమూర్తి 1999లో కాంగ్రెస్ టిక్కెట్ నిరాకరించడంతో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరి తిరుపతి నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారి అసెంబ్లీకి వెళ్లారు. అనంతరం కొద్ది రోజులు పార్టీకి దూరంగా ఉండి 2014లో తిరుపతి టీడీపీ ఎమ్మెల్యే టికెట్ దక్కినా, చివరి నిమిషంలో అది చేజారింది. 2014లో పార్టీ అధికారంలోకి రావడంతో టీటీడీ చైర్మన్‌గా నియమితులయ్యారు. 2018లో తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరి తిరుపతి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. రాజకీయాలలో చక్రం తిప్పిన నేతలు కొందరు కొందరు కన్నుమూయగా, మరికొందరు నేడు రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. గల్లా కుటుంబ అంటే రాష్ట్ర రాజకీయాల్లో తెలియని వారు లేరు. ఎన్నో పరిశ్రమలు పెట్టు ఉపాధి కల్పన చేసిన కుటుంబం. చంద్రబాబు సొంత గడ్డ అయిన చంద్రగిరి నియోజకవర్గంలో తిరుగులేని నాయకురాలుగా మారిన వారు. గల్లా అరుణకుమారి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కి అధ్యక్షులు గానూ, రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి జనరల్ సెక్రెటరీ గా వ్యవహరించారు. ఆ తరువాత చంద్రగిరి నియోజకవర్గం నుంచి 1989 లో మొదటిసారి, 1999-2014 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా విజయాన్ని సాధించారు. రాష్ట్ర శాసనసభకు ఎన్నికైన తరువాత మూడు సార్లు మంత్రి పదవిలో కొనసాగారు. 2008వ సంవత్సరంలో వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈమె ఆరోగ్యశ్రీ పథక విజయానికి ముఖ్య భూమిక పోషించారు. 2009లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో నాల్గవసారి విజయం సాధించి రోడ్లు భవనాల శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. 2010 నవంబరులో రోశయ్య రాజీనామా చేసిన తర్వాత ముఖ్యమంత్రి అయిన కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో భూగర్భ, గనుల శాఖా మంత్రిగా సేవలు అందించారు. రాష్ట్ర విభజనకు నిరసనగా కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2014 శాసనసభ ఎన్నికల్లో మళ్ళీ చంద్రగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అదే సమయంలో రాజకీయ అరంగేట్రం చేసిన తన తనయుడు గల్లా జయదేవ్ తెలుగుదేశం పార్టీ తరపున గుంటూరు నియోజక వర్గానికి పార్లమెంటు సభ్యునిగా ఎన్నిక అయ్యారు. ఓటమి తరువాత రాజకీయాలలో ఉన్న 2019 ఎన్నికల తరువాత ఇబ్బందులు పడ్డారు.

## ఏపీలో గాజు గ్లాసు రచ్చ.....!




**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో జనసేన గుర్తు వ్యవహారం హాట్ టాపిక్‌గా మారుతోంది. నామినేషన్ల ఉపసంహహరణ గడువు ముగియడంతో స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలబడిన వారికి రిటర్నింగ్ అధికారులు గుర్తులు కేటాయింటారు. ఫ్రీ సింబల్స్ లో ఉన్న వాటిని అభ్యర్థులకు ఎంచుకునే అవకాశం కల్పించారు. ఒక గుర్తు కోసం ఎక్కువ మంది పోటీ పడితే డ్రా తీసి గుర్తు కేటాయించారు. అయితే ఇలా కేటాయించిన సింబల్స్ లో కొన్ని నియోజకవర్గాల్లో గాజు గ్లాస్ గుర్తు ఉంది. విజయనగరంలో టీడీపీ రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ ఎమ్మెల్యే మీసాల గీతకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. ఎన్నికల సంఘం ఆ గుర్తును జనసేన పార్టీకి రిజర్వ్ చేసిందని ఇండిపెండెంట్లకు ఇవ్వకూడదని టీడీపీ నేతలు అభ్యంతరం చెప్పారు. అయితే అలాంటి ఆదేశాలు తమకు రాలేదని.. చెప్పి రిటర్నింగ్ అధికారి గాజు గ్లాస్ గుర్తు కేటాయించార. అలాగే జగ్గంపేటలో జనసేన పార్టీకి చెందిన సూర్యచంద్ర ఇండిపెండెంట్ గా నామినేషన్ వేశారు. ఆక్కడ కూడా ఆయనకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. తాను జనసేన అభ్యర్థినేనని ఆయన ప్రచారం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అక్కడ కూడా వివాదాస్పదమయింది. టీడీపీ నేతలు అభ్యంతరం చెప్పినా రిటర్నింగ్ అధికారులు గుర్తుల కేటగిరిలో గ్లాస్ ఉందని చెప్పి కేటాయించారు. జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్. అయితే జనసేనకు గుర్తింపు లేకపోవడంతో ఆ గుర్తు ఫ్రీ సింబల్ కేటగిరిలో ఉంది. తర్వాత జనసేన పార్టీ విజ్ఞప్తి మేరకు ఆ గుర్తును జనసేన పార్టీకి కేటాయించారు. అయితే జనసేన పార్టీ పోటీ చేయని స్థానాల్లో స్వతంత్రులకు కేటాయిస్తారు. తిరుపతి లోక్ సభ ఉపఎన్నికల్లో బీజేపీకి మద్దతిచ్చిన జనసేన ఎన్నికల్లో పోటీ చేయలేదు. కానీ అక్కడ ఓ స్వతంత్ర అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తును దక్కించుకుని పోటీ చేశారు. అయితే ఈ ప్రమాదాన్ని ముందుగానే గుర్తించిన ఎన్డీఏ కూటమి నేతలు గాజు గ్లాస్ గుర్తును జనసేనకు రిజర్వ్ చేయాలని ఏపీలో జనసేనకు మాత్రమే కేటాయించాలని ఆ పార్టీ పోటీ చేయకపోతే ఎవరికీ కేటాయించవద్దని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఈ మేరకు ఈసీ గాజు గ్లాస్ గుర్తును రిజర్వ్ కేటగిరిలో పెట్టినట్లుగా ప్రచారం జరిగింది. అయితే కొన్ని చోట్ల ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాస్ కేటాయించడం వివాదాస్పదమవుతోంది. నిజానికి గాజు గ్లాస్ సింబల్ ను రిజర్వ్ చేయకపోతే అన్ని చోట్లా స్వతంత్రులకు కేటాయించాల్సి ఉంది. కానీ అన్ని చోట్లా ఇలా కేటాయించినట్లుగా సమాచారం రాలేదు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. గుర్తుల కేటాయింపు తర్వాత ఏ నియోజకవర్గం నుంచి ఎంత మంది బరిలో ఉన్నారు. ఎవరికి ఏ గుర్తు అన్నది ప్రకటించే అవకాశం ఉంది. గాజు గ్లాస్ గుర్తుపై ఈసీ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఒక వేళ రిజర్వ్ చేయకపోతే జనసేన పోటీ చేయని అన్ని చోట్లా స్వతంత్రులకు కేటాయిస్తారు. రిజర్వ్ చేస్తే ఇప్పటికే కేటాయించిన వారికి మార్పులు చేస్తారని అంచనా వేస్తున్నారు. చెప్పి రిటర్నింగ్ అధికారి గాజు గ్లాస్ గుర్తు కేటాయించార. అలాగే జగ్గంపేటలో జనసేన పార్టీకి చెందిన సూర్యచంద్ర ఇండిపెండెంట్ గా నామినేషన్ వేశారు. ఆక్కడ కూడా ఆయనకు గాజు గ్లాస్ గుర్తు కేటాయించారు. తాను జనసేన అభ్యర్థినేనని ఆయన ప్రచారం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. అక్కడ కూడా వివాదాస్పదమయింది. టీడీపీ నేతలు అభ్యంతరం చెప్పినా రిటర్నింగ్ అధికారులు గుర్తుల కేటగిరిలో గ్లాస్ ఉందని చెప్పి కేటాయించారు. జనసేన పార్టీ గుర్తు గాజు గ్లాస్. ఈ మేరకు ఈసీ గాజు గ్లాస్ గుర్తును రిజర్వ్ కేటగిరిలో పెట్టినట్లుగా ప్రచారం జరిగింది. అయితే కొన్ని చోట్ల ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాస్ కేటాయించడం వివాదాస్పదమవుతోంది.

# కడపలో కొత్త ముఖాలు....!

కడపలో కొత్త ముఖాలు:ఉమ్మడి కడప జిల్లాలో నాలుగు చోట్ల కొత్తగా కూటమి నుంచే మొదటిసారి అభ్యర్థులు ఉన్నారు. ఈ నలుగురిలో ఎందరి సంకల్పం నెరవేరుతుందన్నది వారి రాజకీయ భవితవ్యంపై ఆధారపడి ఉంది. ఉమ్మడి కడప జిల్లాలో నలుగురు కొత్త అభ్యర్థులు ఎన్డీఏ కూటమి నుంచి బరిలో దిగారు. వైసీపీ సిట్టింగ్‌లకు, ఒక చోట సీనియర్ కు టికెట్ ఇవ్వగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ పొత్తుల్లో నాలుగు చోట్ల కొత్తవారిని బరిలో దించారు . వీరిలో ఒకరు బీజేపీ, మరొకరు జనసేన పార్టీ నుంచి పోటీ చేస్తుండగా మరో ఇద్దరు టీడీపీ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు . వీటిలో కమలాపురం, కడప, బద్వేలు, రైల్వే కోడూరు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. కమలాపురం, కడప అసెంబ్లీలు జనరల్ స్థానాలు కాగా రైల్వే కోడూరు, బద్వేలు నియోజక వర్గాలు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలుగా ఉన్నాయి. జిల్లాలోని కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక్కడ నుండి వైసీపీ అభ్యర్థిగా మూడోసారి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మేనమామ రవీంద్రనాధరెడ్డి పోటీ చేస్తున్నారు. ఆయనపై 2014, 2019 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్సీ పుత్తా నర్సింహారెడ్డి పోటీ చేశారు. ఈ సారి పుత్తా తనయుడు గుత్తా చైతన్య రెడ్డి కొత్తగా బరిలో దిగారు. కమలాపురం నియోజకవర్గంలో చేతన్య రెడ్డి తండ్రి నరసింహారెడ్డి నాలుగు సార్లు పోటీ చేసారు. ఈసారి ఎన్నికల్లో తన కుమారుడిని అభ్యర్థిగా బరిలో దించడంతో ఆయనకు సానుభూతి పవనాలు కలిసి వస్తాయనే అంచనాలు కనిపిస్తున్నాయి. ఇందుకు తోడు ప్రభుత్వ వ్యతిరేకత సానుకూలంగా మారుతుందన్న ధీమా వ్యక్తం అవుతోంది. ఇదిలా ఉంటే పుత్తా నరసింహారెడ్డి ,ఆయన తనయుడు చైతన్య రెడ్డి లు సుమారు ఏడాది నుంచి ఎన్నికలపై దృష్టి సారించారు. వారి పట్ల జనం చూపిస్తున్న ఆదరణ నేపథ్యంలో ధీమాతో ఉన్న చైతన్య రెడ్డి సంకల్పం అసెంబ్లీలో అడుగుపెట్టేలా సానుకూలంగా మారుతుందేమో చూడాలి. ఉమ్మడి జిల్లా కేంద్రమైన కడపలోను ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇక్కడ వైసీపీ అభ్యర్థిగా మూడోసారి బరిలో దిగి హ్యాట్రిక్ కొట్టాలన్న కసరత్తులో ఉన్న ఉప ముఖ్యమంత్రి అంజద్ భాషాపై తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధవి రెడ్డి పోటీ చేస్తున్నారు. ఆమె కూడా మొదటిసారి ఎన్నికల్లో బరిలోకి దిగారు. కడపలో పోటీకి సమాయత్తమైనప్పటినుంచి అలుపెరగని పోరు సాగిస్తున్నారు. ఇన్చార్జిగా నియమించింది మొదలు నాటి నుండి నేటి వరకు జనం మధ్యలో తిరుగుతున్నారు.




అంజాద్ భాషను, వైసీపీ ధీటుగా ఎదుర్కొనే నమ్మకాన్ని పార్టీతో పాటు పార్టీ శ్రేణులకు కల్పించారు. ఆమె అసెంబ్లీ ఎన్నికల కోసం చేస్తున్న కసరత్తు పార్టీని కూడా పటిష్ట పరిచిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పట్టణంలో అనేక మందిని పార్టీలో చేర్పించుకుంటూ కష్టపడుతున్న ఆమె అదృష్టం అసెంబ్లీ తలుపులు తడుతుందేమో చూడాలి. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గమైన బద్వేలు నుంచి ఇద్దరు అభ్యర్థులు విద్యావంతులే. వీరిలో వైసీపీ అభ్యర్థి సుధా డాక్టర్ కాగా, ఆమెపై మొదటిసారిగా పోటీ చేస్తున్న రోషన్న ఇంజనీర్‌గా పనిచేశారు. ఆయన తన పదవికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. బద్వేలు స్థానం బీజేపీకి కేటాయించడంతో విధిలేని పరిస్థితుల్లో ఆయన బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మొదటి నుంచి టీడీపీ అభ్యర్థిగా ప్రచారంలో ఉండి, ఆయన కూడా ప్రచారం చేపట్టి టికెట్ పై నమ్మకంతో ఉండడం తీరా బీజేపీ నుండి పోటీ చేయాల్సి రావడం కొంత ఇబ్బందికరంగా మారినా ఆయన మొక్కవోని విశ్వాసంతో ముందు సాగుతున్నారు. ఆయనకు టీడీపీ నేతలందించే సహకారం మరికొంత ఉండాలన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. విద్యావంతుడుగా నియోజకవర్గంలో మంచి సంబంధాలు కలిగిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరు ఉంది. అందుకు తగ్గట్టు కష్టపడుతున్నారు. మరి కూటమిలోని పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేస్తే ఆయన సంకల్పం నెరవేర్చి అసెంబ్లీకి పంపించే అవకాశాలు ఉంటాయి. మరో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైన రైల్వేకోడూరు పోటీ ఆసక్తికరంగా మారింది. ఇక్కడ ఇప్పటికి నాలుగు సార్లు గెలుపొందిన కొరముట్ల శ్రీనివాసులతో ఈ సారి కొత్త అభ్యర్థిగా సర్పంచ్ ఫైట్‌కు దిగారు. శ్రీనివాసులు మూడుసార్లు సాధారణ ఎన్నికల్లోను, ఒకసారి ఉప ఎన్నికలోను గెలుపొంది వరుస విజయాలను కొనసాగిస్తూ డబుల్ హ్యాట్రిక్‌పై గురిపెట్టి ఎన్నికల కసరత్తు చేస్తున్నారు.

## సొంతూరుకు వెళ్లేదెలా...!



**విజయవాడ :** వేసవి సెలవులు వచ్చేశాయి... దీంతో పాటు ఏపీలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ కు వెళ్లేందుకు తెలంగాణ నుంచి జనం రెడీ అవుతున్నారు. అయితే ముందుగా టిక్కెట్లు బుక్ చేసుకుందామనుకుంటే ఆర్టీసీ, రైలు టిక్కెట్లన్నీ బుక్ అయిపోయాయి. రైళ్లలో వెయిటింగ్ లిస్ట్ చాంతాడంత ఉంది. ఆర్టీసీ బస్సుల్లో సీట్లు లేవు. అదనపు బస్సులు వేస్తే తప్ప సీట్లు దొరకని పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో ప్రయివేటు బస్సులు తడాఖా చూపుతున్నాయి. ఏపీలో పలు నగరాలకు వెళ్లే ధరలను అమాంతంగా పెంచేశాయి. సీట్లన్నీ అయిపోవడంతో... ప్రధానంగా మే 10 వతేదీన వెళ్లేందుకు హైదరాబాద్ చుట్టుపక్క ప్రాంతాల నుంచి అనేక మంది సొంత ప్రాంతాలకు బయలుదేరుతున్నారు. ఒకవైపు ఓటు హక్కు వినియోగించుకోవడానికి, మరొక వైపు వేసవి సెలవుల్లో సొంత ఇంటివద్ద పిల్లలతో కొన్ని రోజులు గడుపుదామని కోరుకుంటున్నారు. కార్మికుల నుంచి ఉద్యోగుల వరకూ అందరూ ఏపీ బాట పట్టారు. అయితే ఆర్టీసీ బస్సులన్నీ ఫుల్ కావడంతో ప్రయివేటు బస్సులలో వెళ్లేందుకు ట్రావెల్స్ సంస్థల వద్దకు జనం క్యూ కడుతున్నారు. ప్రయివేటు బస్సుల కార్యాలయాలకు వెళితే రెండు టిక్కెట్లు అయితే కొంత తగ్గిస్తున్నారు. ఒక టిక్కెట్ అయితే మాత్రం తగ్గించేది లేదని చెబుతున్నారు.. ఏపీకి వెళ్లడానికే కాదు తిరిగి వచ్చేందుకు కూడా ఆర్టీసీ, రైళ్లలో సీట్లన్నీ అయిపోవడంతో తిరుగు ప్రయాణానికి కూడా ప్రయివేటు బస్సులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. అయితే వాళ్లు చెప్పే ధరలను చూసి కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఒక టిక్కెట్ ధరను నాలుగు రెట్లకు పెంచేశారు. ఐదు వందల రూపాయల టిక్కెట్ ధరను రెండువేలు చెబుతున్నారు. ఇక్కడి నుంచి విజయవాడ వెళ్లాలంటే వెయ్యి రూపాయలు ధర చెల్లించాల్సిందేనంటున్నారు.

## సర్వేపల్లిలో టీడీపీకి బూస్టింగ్.....!



**నెల్లూరు :** పీలో ఎన్నికల శంఖారావం మోగనున్న క్రమంలో నెల్లూరు జిల్లాలో ఇన్నాళ్లు ఒక లెక్క ఇప్పుడు ఒక లెక్క అన్నట్టు మారింది రాజకీయం. కడప తర్వాత వైసీపీకి కంచుకోటగా ఉంది నెల్లూరు జిల్లా. గత ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో జఅఖ 10 స్థానాలను కైవసం చేసుకుంది. అయితే ఓడలు బళ్లు అవుతాయి. బళ్లు ఓడలు అవుతాయి అనే మాట ఇప్పుడు అధికార వైసీపీకి కరెక్ట్ గా సెట్ అయ్యేలా కనిపిస్తుంది. నాడు సీట్లు అన్నింటినీ క్లీన్ స్వీప్ చేసిన ఫ్యాన్ పార్టీ ఈసారి మాత్రం పవర్ లేక మూలనపడిందా అనే డౌట్ వస్తుంది. వైసీపీ సర్కారుపై ఉన్న వ్యతిరేకతతో నెల్లూరు జిల్లాలో టీడీపీకి ఫుల్ బూస్టింగ్ వస్తుంది. ఈ క్రమంలోనే వైసీపీ కంచు కోటలోనే టీడీపీ జెండా రెపరెపలాడనుందా అనే ఆసక్తి సర్వత్రా నెలకొంటుంది. ఏది జరిగినా మన మంచికే.. అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందని సహజంగా అంటుంటారు. ఈ నానుడు రాజకీయాల్లోనూ వినిపిస్తూ ఉంటుంది. గత ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత కూడా ఎక్కడా కుంగిపోకుండా పార్టీ శ్రేణులను నడిపిస్తున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు. వైసీపీ కంచుకోటగా చెప్పుకునే నెల్లూరు జిల్లాలో ఈసారి మాత్రం వైసీపీపై ఉన్న వ్యతిరేకత టీడీపీకి అనుకూలంగా మారిందా అంటే. అవుననే సమాధానం వినిపిస్తుంది. ఇక దొరికిందే ఛాన్స్ అని ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రబాబు వరుస పర్యటనలతో అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే పని ఉంటూ పార్టీ క్యాడర్లో నూతన జోష్ నింపుతున్నారు. నెల్లూరు జిల్లాలో తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగినప్పటికీ వైసీపీ ఏర్పడ్డప్పటి నుంచి ఆ పార్టీ ఇక్కడ కీలకంగా మారింది. కానీ ఈసారి మాత్రం టీడీపీ బలం గట్టిగా ఉండడంతో వైసీపీ కంచుకోటని బద్దలు కొట్టేందుకు చూస్తోంది. జిల్లాలోని బడా నేతలు అందరిని ఆకర్ష్ పథకం కింద టీడీపీ గూటికి చేరేలా చేయడంలో టీడీపీ సక్సెస్ అయ్యింది. కీలక నేత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సైతం ఇప్పుడు టీడీపీ నుంచి బరిలో ఉన్నారు. దాంతో ఈసారి ఏదేమైనా తాడోపేడో తెలుసుకునేందుకు సై అంటే సై అంటున్నారు టీడీపీ నేతలు. టీడీపీకి సపోర్ట్ గా బీజేపీ, జనసేన కూడా ఆయుధాలను సంధిస్తూ తోడవడంతో చంద్రబాబు వైసీపీ ప్లాన్స్ కి పై ఎత్తులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజాగళం పేరిట వరుసగా పర్యటనలు చేస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు చంద్రబాబు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే వైసీపీ ముఖ్య నేతలంతా సైకిల్ ఎక్కేయడంతో.. ఈసారి ఎట్టి పరిస్థితుల్లోనూ ఛాన్స్ మిస్ చేసుకోను అంటూ బాబు ప్లాన్స్ వేస్తున్నారు. అందుకు గాను నిన్న ఒక్కరోజే ఉమ్మడి జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో పర్యటించారు చంద్రబాబు. ముందుగా గూడూరులో ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా ఆయన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. 14 ఏళ్ల పాటు అధికారంలో ఉండగా తాను ఏం చేశానో చెబుతూనే భవిష్యత్తులో ఏం చేయబోతున్నాను కూడా చంద్రబాబు మహిళలకు అర్థమయ్యేలా వివరించే ప్రయత్నం చేశారు. దీంతో నియోజకవర్గ మహిళల్లో సైతం కొత్త జోష్ నెలకొంది. అలానే ఈ మీటింగ్ కి గూడూరు, వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట నుంచి కూడా పార్టీ ప్రముఖ నాయకులు ఇక్కడకి రావడం పార్టీకి ప్లస్ గా మారింది. అదే స్పీడ్ లో సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరులో కూడా చంద్రబాబు పర్యటన సాగింది. ముందుగా రోడ్ షోలో పాల్గొన్న చంద్రబాబు వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కూడా ఘాటైన విమర్శలు చేశారు. కేజీఎఫ్ 1, కేజీఎఫ్ 2 సినిమా థియేటర్లలో చూస్తే కేజీఎఫ్ త్రీ మాత్రం సర్వేపల్లి లో చూడవచ్చని సెటైర్లు వేశారు.

# పిల్లల్లో వచ్చే మెదడు వాపు వ్యాధి.....!



దీన్నే బ్రెయిన్ ఫీవర్, వైరల్ ఎన్సెఫలైటిస్, జపనీస్ ఎన్సెఫలైటిస్ (జె.ఇ.) అని అంటారు. దీన్ని మొదటి 1500 సంవత్సరాల క్రితం ఇండోనేషియా, మలేషియాలలో గుర్తించారు. 1871లో జపాన్లో మొదటి కేసుగా మెదడు వాపుని గుర్తించారు. దీనివల్ల 20 జపనీస్ ఎన్సెఫలైటిస్గా ప్రాచుర్యం పొందింది. ఆసియాలో ప్రతి సంవత్సరం 70,000 కేసులు వస్తుంటాయి. ఇది జెఇవి వైరస్ వల్ల వస్తుంది. ఇది ఫ్లావీ వైరస్ తరగతికి చెందింది. 90శాతం మందిలో ఈ వైరస్ సోకినప్పటికి ఈ వ్యాధి రాదు. పదిశాతం మందిలోనే వస్తుంది. 250 మందికి ఇన్ఫెక్షన్ సోకితే వారిలో ఒకరిలో మాత్రమే వ్యాధి లక్షణాలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి. చాలామందిలో ఎటువంటి వ్యాధి లక్షణాలు కన్పించవ్వ. జె.ఇ.వైరస్ క్రిములు పందిలో వ్ఞన్నప్పటిక దీనికి రాదు. ఈ వైరస్ గుర్రాలు గేదెలు, ఆవ్ఞలు, పిల్లలు, కుక్కలు, బాతులు, గబ్బిలాలు, పక్షులలో కూడా వ్ఞంటుంది. కాని జె.ఇ.వైరస్ వ్ఞన్న పందిని కుట్టిన క్యూలెక్స్ దోమలోకి ఈ క్రిములు ప్రవేశిస్తాయి. దోమల్లో 10 రోజుల్లో 10రేట్లు జె.ఇ.వైరస్ క్రిములు వృద్ధి చెందుతాయి. ఈ క్యూలెక్స్ దోమ మనుష్యుల్ని కుట్టినపుడు మనుష్యుల్లో వైరస్ క్రిములు చేరి మెదడువాపు వ్యాధిని కల్గిస్తుంది. దోమలు మెదడు వాపువ్ఞన్న వ్యక్తికి కుట్టి మరొక వ్యక్తిని కుట్టినంత మాత్రాన రాదు. అంటే పందులు మనుష్యులకు మధ్య వారధి క్యూలెక్స్ దోమలు. కొన్నిసార్లు ఎనాఫిలస్, మాన్సోనియా దోమల వల్ల కూడా వస్తుం ది. ఇది దోమలు, పందులు ఎక్కువగా వ్ఞన్న ప్రాంతాల్లో మురికివాడలు, జనసమర్థ్యమున్న ప్రాంతాల్లో వర్షాకా లంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా వస్తుంది. ముఖ్యంగా ఆగష్టు నుంచి డిసెంబర్ వరకు ఈ వ్యాధి ఎక్కువగా ప్రబలుతుంది. పట్టణ ప్రాంతాల్లో కొంత తక్కువగా వ్ఞంటుంది. ఈ వ్యాధి ఒక ప్రాంతంలో ఒకేసారి అనేక మందికి సోకుతుంది. దీన్నే 'ఎపిడమిక్ డిసీజ్ అని అంటారు. సాధారణంగా 9-10 సంవత్సరాల కొకసారి ఈ వ్యాధి తీవ్రంగా ప్రబలుతుంది. జె.ఇ వైరస్ రెండు దశలలో (పందులు, మనుష్యులు) సాగుతుంది. 1955లో ఇండియాలో మొదటి కేసు గుర్తించారు. తెలంగాణలో ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్లో ప్రకాశం, గుంటూరులలో ఈ కేసులు అధికంగా నమోదు అయ్యాయి. అయితే ఇది ఇతర అంటువ్యాధుల్లా ఒకరి నుంచి మరొకరికి నేరుగా సంక్రమించదు. ఈ వ్యాధి 15 సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా ముఖ్యంగా 2-5 సంవత్సరాల వారిలో ఇది ప్రమాదకరంగా పరిగణిస్తుంది. వీరిలో మెదడు పైపొరలు, నాడీకణాలు వాస్తాయి. మెదడు దెబ్బ తింటుంది. అందుకే దీన్ని 'బ్రెయిన్ ఫీవర్ అని అంటారు. వ్యాధి లక్షణాలు: పందుల్లో అభివృద్ధి చెందిన జెఇవి వైరస్ దోమల ద్వారా మనిషి రక్తంలోకి ప్రవేశించిన 5-16 రోజుల్లో వ్యాధి లక్షణాలు కన్పిస్తాయి. ఇది 4 రకాలుగా కన్పిస్తుంది. 1. ఇన్ఫెక్షన్ తీవ్రత వల్ల వచ్చే లక్షణాలు అధిక ఉష్ణోగ్రతతో జ్వరం, విపరీతమైన తలనొప్పి ఉంటుంది. భరించలేని విధంగా బాడీ పెయిన్స్, గొంతునొప్పి, ఆహారం, నీళ్లు తీసుకోలేకపోవడం, జ్వరం వచ్చిన రెండు మూడు రోజుల్లో అపస్మారకం వంటి లక్షణాలుంటాయి. మెదడు దెబ్బతినడం వల్ల వచ్చే లక్షణాలు శరీరంలోని అవయవాలు బలహీనతకు గురవడం, కనుగుడ్లు అటుఇటు తిప్పడం, కాళు చేతులు ఎగరేయడం, అదరడం, బిగుసుకుపోవడం, మగత, గురక, ఎవర్ని గుర్తుపట్టలేకపోవడం వంటి లక్షణాలుంటాయి. ఇంట్రాక్రేనియల్ టెన్షన్ పెరగడం వల్ల కలిగే లక్షణాలు స్పృహకోల్పోవడం, శ్వాస సరిగా ఆడకపోవడం, విపరీతమైన తలనొప్పి, కంటిపాప వెలుతురుకు స్పందించకపోవడం, కనుగుడ్లు అసంకల్పితంగా అటుఇటు కదలడం, వాంతులు విపరీతంగా ఉండడం, నాడీ, శ్వాస ఒక క్రమపద్ధతిలో ఉండకపోవడం మెదడులోపల, బైట ఒత్తిడి పెరగడం వంటి లక్షణాలుంటాయి. మెనింజియల్ ఇరిటేషన్ వల్ల కలిగే లక్షణాలు: మెడ ప్రాంతం గట్టిగా, బిగుసుకొని ఉంటుంది. కదలికలుండవ్వ. దీన్నే 'నెక్ రిజిడిటీ అంటారు. కాలును నడుం దగ్గర వంచినపుడు మోకాలు ఒక పరిమితికి మించి ముడుచుకోకపోవడం. దీన్నే 'కెర్నింగ్స్ సైన్ అంటారు. కాంప్లికేషన్స్: బల్బార్పాల్సీ, రెస్పిరేటరీ పారాలసిస్, చెవుడు, డీహైడ్రేషన్, అంధ్యత్వం, అవయవాలు చచ్చుపడడం, పక్షవాతం, మెదడు నరాల లోపాలు, బిహేవియర ఛేంజ్స్, బుద్ధిమాంద్యం, పెరిబ్రల్పాల్సీ వృషణాల వాపు, కేంద్ర నాడీమండలం, మెదడు దెబ్బతినడం, మరణం, కోమా వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి. జాగ్రత్తలు-చికిత్స: ఒక్కసారిగా అనేకమంది పిల్లలు వ్యాధికి గురికావడం.


## ప్రమాదాలకు దూరంగా......?



రోడ్డు ప్రమాదాల గురించి వినని రోజు లేదంటే ఆశ్చర్యం లేదు. తప్పు ఎవరిది అనేది ప్రమాదం నుంచి మనల్ని రక్షించదు. అందుకే వాహనాలు నడిపేటపుడు ఏ చిన్న పొరపాటు జరగకుండా, అశ్రద్ధకు చోటివ్వకుండా ఉండటం అత్యవసరం. అశ్రద్ధ, అజాగ్రత్త, హడావిడి వల్ల జరిగే ప్రమాదాల శాతం ఇప్పుడు ఎక్కువగానే ఉంటోంది. మరి మీరూ వాహనం నడుపుతున్నారా? అయితే డ్రైవింగ్ లైసెన్స్, సీబుక్, హెల్మెట్ లేదా సీట్బెల్ట్ ఇవన్నీ ఉంటే సరిపోదు. అంతకు మించిన జాగ్రత్త ఉండాలి. కొన్ని చిన్న చిన్న విషయాల్లో కూడా పెద్దగానే శ్రద్ధపెట్టాలి. అప్పుడే మీ ప్రయాణం క్షేమం, హాయి? నీ ట్రాఫిక్ ఎక్కువైన చోట ఊరికే చికాకుపడుతూ వాహనాన్ని అటూ ఇటూ కదిలిస్తూ ఆ చికాకును కోపం రూపంలో ఎవరొకరిపై చూపించకండి. ట్రాఫిక్పై మండిపడేకంటే అది తప్పదు అని నిర్ణయించుకుని ముందుకుపోవడమే మంచిది. ఎందుకంటే చికాకుపడి, హడావిడిపడి అక్కడ సాధించేదేమీ ఉండదు. ఇంకాస్త ఆలస్యం కావడం తప్ప. నీ మీరు నెమ్మదిగా వెళ్లేటపుడు వెనుక ఉన్న వాహనాలకు దారి ఇవ్వడం మంచి పద్ధతి. దీనికి చేయవలసిందల్లా మీ వాహనాన్ని పూర్తిగా ఎడమ పక్కకు నడపడమే. నీ అవసరమైనపుడు తప్పనిసరిగా సిగ్నల్స్ను ఉపయోగించండి. అశ్రద్ధచేసి వెనకవచ్చే వారికి ప్రమాదం తెచ్చిపెట్టవద్దు. మీరూ ప్రమాదంలో చిక్కు కోవద్దు. నీ పక్కనున్నవాళ్లు లేదా మీ పక్కనుంచి వెళ్లే వాహనదారుల మాటలకు అనవసరమైన ఉత్సాహానికి గురికావద్దు. వాహనం మితిమీరిన వేగంతో నడిపి ప్రమాదాల బారినపడే అవకాశం ఉంటుంది. నీ మీ వాహనం హార్న్ అవసరమైతేనే వాడండి. అదికూడా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా అదేపనిగా మోగించకుండా మధ్యలో కాస్త విరామం ఇచ్చి చిన్నగా మోగించండి. నీ ట్రాఫిక్ స్తంభించినపుడు, ఎవరిమీదైనా మీకు బాగా కోపం వచ్చినపుడు మీ కోపం అదుపు తప్పకుండా ఉండేందుకు గట్టిగా ఊపిరి పీల్చుకోండి. ఎందుకంటే కోపంలో వారిని ఏమీ అనకపోయినా అది మీ డ్రైవింగ్పై ప్రభావాన్ని చూపుతుంది. అన్నింటికి మించి డ్రైవింగ్ చేసేటపుడు ప్రశాంతమైన మనసుతో ఉంటే ఎలాంటి ప్రమాదాల బారినా పడకుండా ఉండవచ్చు.నీ మీరు వెళ్లే దారులు ఎంత రద్దీగా ఉంటాయో మీకు అవగాహన ఉంటుంది కాబట్టి కాస్త ముందుగా బయలుదేరితే ఎలాంటి ఒత్తిడి, హడావిడి ఉండదు. కాస్త హాయిగా ప్రయాణం చేయవచ్చు. నీ స్నేహితులతో పిచ్చాపాటి కబుర్లు చెప్పడానికి, సెల్ఫోనులో మాట్లాడటానికి రోడ్డు మధ్యలో వాహనాన్ని నిలపకుండా వెంటనే పక్కకు తీసుకోవాలి. ఇది ప్రమా దాలకు దూరంగా ఉంచే, ఇతరులకు ఇబ్బంది లేకుండా చేసే విధానం. నీ ఎవరో ట్రాఫిక్ రూల్స్ పాటించడంలేదని మీ దృష్టంతా వారిని తిట్టడంపై మళ్ళిస్తే ఈలోగా మీ వాహనం అదుపు తప్పడం ఖాయం. వాహనం నడుపుతున్నంతసేపు మీ డ్రైవింగ్పై దృష్టిపెట్టండి. నీ వాహనాన్ని నడుపుతున్నపుడు ప్రశాంతమైన సంగీతం వినండి. అంతే కాని ఉద్రేకపరచే సంగీతాన్ని వింటే అది మీరు అనుకోకుండా మీ వాహనం వేగాన్ని పెంచేలా చేస్తుంది. ఇది చాలా ప్రమాదకరమైన పద్ధతి కూడా. నీ వాహనాన్ని నడుపుతున్నపుడు వీలైనంత మేరకు నిశ్శబ్దంగా ఉండటమే మంచిది. నీ ట్రాఫిక్ స్తంభించినపుడు, ఎవరిమీదైనా మీకు బాగా కోపం వచ్చినపుడు మీ కోపం అదుపు తప్పకుండా ఉండేందుకు గట్టిగా ఊపిరి పీల్చుకోండి. ఎందుకంటే కోపంలో వారిని ఏమీ అనకపోయినా అది మీ డ్రైవింగ్పై ప్రభావాన్ని చూపుతుంది. అన్నింటికి మించి డ్రైవింగ్ చేసేటపుడు ప్రశాంతమైన మనసుతో ఉంటే ఎలాంటి ప్రమాదాల బారినా పడకుండా ఉండవచ్చు.


## సొగసైన వర్చస్సు కోసం....?

నిస్తేజమైన చర్మం, శుష్కించిన జుట్టు, పాతరకం మేకప్లతో విసిగెత్తిపోయిందా? మరైతే కొత్త లుక్కోసం ప్రయత్నించాలి. ఎలాగంటారా? వీలున్నంతగా చర్మానికి కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పటికప్పుడు వేర్వేరు రంగుల కాంబినేషన్తో అందాలు దిద్దుకోవాలి. వ్యక్తిత్వాన్ని పూర్తిగా మార్చేసుకుని చూడండి. తప్పకుండా మీకు మీరే కొత్తగా కనిపిస్తారు. కొత్తకట్స్ రంగులు: ముఖం తాలూకు కట్స్, వయసు, రంగు వీటిని దృష్టిలో ఉంచుకుంటూ, కొత్త హెయిర్ కట్ చేయించుకోవాలి. అలాగని పొడుగాటి జుట్టును మరీ పొట్టిగా కత్తిరించుకోకూడదు. ముందు మిడ్ లెంగ్త్ కట్ చేయించుకుని, అది బావ్ఞందనుకుంటే, మరోసారి ఇంకాస్త పొట్టిగా చేయించుకోవచ్చు. హెయిర్ కట్ చేయించుకునేటప్పుడు జుట్టు టెక్చర్ను తప్పకుండా దృష్టిలో ఉంచుకోవాలి. జుట్టుకు రంగును వేయించుకోవటం వలన 'లుక్ పూర్తిగా మారిపోతుంది. జుట్టు మొత్తానికి రంగు వేయించుకోవటం నచ్చకపోతే (దీనిన గ్లోబల్ హెయిర్ కలర్ అంటారు) ఒక షేడ్ మాత్రం తీసుకుని జుట్టులో కొంత భాగానికి మాత్రమే రంగు వేయించాలి. అంటే పైభాగం హైలెట్ కావాలన్నమాట. భారతీయుల స్కిన్ టోన్కు సూట్ కాకపోవటం వలననూ, ఫ్యాషన్ కాకపోవటం చేతనూ (గోల్డ్) బంగారు రంగు పూర్తిగా వేయించకూడదు. మనదేశం వారికి సరిపోయే రంగులు బర్గండీ చెన్నట్, ఆబర్న్, పర్పుల్ మాత్రమే. హెయిర్ కలర్, స్టయిల్ ఈ రెండూ కూడా లైఫ్స్టయిల్, లుక్ హెయిర్ స్ట్రక్చర్లకు మ్యాచ్ అయ్యేలా ఉంటే చాలా బావ్ఞంటుంది. రోజూ ఒకటే రకం క్రీమ్, ఫేస్వాష్, షాంపూ తదితరులు వాడీ వాడీ విసుగ్గా ఉంటే ఎంత మాత్రం సందేహించకుండా వాటిని మార్చాలి. కొత్త ఫేస్వాష్, మాయిశ్చరైజర్ వాడి చూడాలి. వీలయితే ఇంట్లోనే స్పా తీసుకోవాలి. స్పాకోసం చిక్కని, క్రీమ్ బాడీ వాష్, బాడీ మాస్క్, మాయిశ్చరైజర్, ఆరోమా ఆయిల్, కొత్త రంగుల కాండిల్స్తో సరికొత్త వాతావరణం సృష్టించుకోవాలి. వయసు మరువకూడదు అన్ని వయసుల్లోనూ చర్మం జాగ్రత్తలు ఒకే విధంగా తీసుకోకూడదు. వయసు పై బడుతున్న కొద్దీ చర్మం టెక్చర్ మారుతుంటుంది. ఇరవై పాతికేళ్ల మధ్య వారైతే, స్నానం చేసిన తర్వాత మాయిశ్చరైజర్ రాసుకుని తరువాత సన్స్క్రీన్ ఉపయోగించవచ్చు. పాతికేళ్ల పై బడిన వారైతే, చర్మరక్షణ కోసం సౌమ్యమయిన (మైల్డ్) సౌందర్య సాధనాలు అవసరమవ్ఞతాయి. వాటిలో అండర్



ఐ క్రీమ్, ఫేస్వాష్లను చేర్చుకోవాలి. అండర్ ఐ క్రీమ్ వల్ల కళ్ల కిందున్న సున్నితమయిన చర్మం మృతకణాలను తొలగించుకుంటూ పునర్జీవిస్తుంటుంది. అలాగే గంటల తరబడి కంప్యూటర్ ముందు కూర్చుని పనిచేయటం వల్ల ఏర్పడే ఫైన్ లైన్స్ను తొలగిస్తుంది. ముప్పయేళ్ల పై వయసు వారైతే క్రమబద్ధంగా ఫేషియల్ చేయించుకోవటం అలవర్చుకోవాలి. చర్మంపై మెరుపు తెచ్చేందుకు అవసరమయిన సౌందర్య సాధనాలు, యాంటీ ఏజింగ్ ఉత్పత్తులుగా వాడకంలోకి తెచ్చుకోవాలి.


## జీడిపప్పు పనీర్.....!



కావలసినవి పనీర్-పావుకిలో, కొబ్బరికాయ-అరకిలో జీడిపప్పు-50గ్రా, గసగసాలు-15గ్రా వెల్లుల్లి-15గ్రా, టమాటాలు-పావుకిలో ఉల్లిపాయలు-పావుకిలో, నూనె-50గ్రా, కిన్మిన్-15గ్రా, జీడిపప్పు-15గ్రా వచ్చిమిరపకాయలు-15గ్రా, కొత్తిమీర-అరకట్ట, క్రీమ్-30గ్రా, గరంమసాలా-ఒక టీస్పూన్ తయారుచేసే విధానం గసగసాలు, కొబ్బరి, జీడిపప్పు కలిపి మెత్తని ముద్దగా నూరుకోండి. ఉల్లిపాయలను సన్నగా తరిగి కళాయిలో కొంచెం నూనెపోసి ఎర్రగా వేయించండి. అందులో అల్లం వెల్లుల్లి ముద్దను వేసి మరో 5నిమిషాలు వేయించండి. నూరుకున్న కొబ్బరి గసగసాలు ముద్దను అందులో వేసి మరో 5నిమిషాలు వేయించండి. తరిగిన టమాటాలు పచ్చిమిర పముక్కలు వేసి కొంచెం క్రీమ్ను ఉడుకుతున్న మిశ్రమానికి చేర్చి కలిపి, రెండునిమిషాలు ఉంచి, దించి సెర్విక్డిష్లోకి ఈ మిశ్రమానికి మార్చుకోండి. గరం మసాలా చల్లి జీడిపప్పు, కిస్మిస్లు, తరిగిన కొత్తిమీరతో అలంకరించి వేడిగా వడ్డించండి.

## కంటికింపుగా.......!

ఎక్కువ సేపు కంప్యూటర్ ముందు పనిచేస్తూ కూర్చునే వారికి కంటికి సంబంధించి ఎన్నో ఇబ్బందులు ఎదురవ్ఞతుంటాయి. కళ్ల నుండి నీరు రావడం, వేడిగా అనిపించడం, మంట, నల్లని వలయాలు వంటి సమస్యలు బాధిస్తుంటాయి. వీటి నుంచి ఉపశమనం పొందేందుకు నిపుణులు చెబుతున్న సలహాలు? ర కళ్ల కింద నల్లటి వలయాలు ఏర్పడితే కమలాపండు రసంలో నాలుగు చుక్కల పాలు కలిపి కళ్ళకింద సున్నితంగా రాయాలి. క్రమం తప్పకుండా ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుంది. గుండ్రంగా కోసిన దోసకాయ ముక్కలను కళ్లకింది పెట్టుకుని ఒక పదిహేను నిమిషాలు ఉంచాలి. ఇలా కొన్ని రోజులు చేస్తే కళ్ళకింద ఏర్పడిన ముడతలు పోయి వలయాలు తగ్గుముఖం పడతాయి. ర రాత్రిపూట పడుకునేముందు కొద్దిగా ఆల్మండ్ క్రీమ్ను కంటి చుట్టూ రాసి నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే డార్క్ సర్కిల్స్ తగ్గుముఖం పడతాయి. రోజ్వాటర్లో ముంచి దూదిని కళ్లపై పెట్టుకుని ఐదునిమిషాలు విశ్రాంతి తీసుకుంటే మంచిది. ర నిద్రకు పడుకునే ముందు కీరదోస రసాన్ని కంటిచుట్టూ పట్టించినా మంచి ఫలితం ఉంటుంది. ర టమాట గుజ్జు, పసుపు, నిమ్మరసం, శనగపిండి పేస్టులా చేసి, కళ్లచుట్టూ రాసుకుని



ఆరిన తర్వాత నీటితో కడిగేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ చిట్కాలన్నీ 5,10 నిమిషాలు మించి చేయాల్సిన అవసరం లేదు. పైగా వస్తువ్ఞలన్నీ ఇంట్లో దొరికేవే. కాబట్టి క్రమం తప్పకుండా చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఇలా కొన్ని రోజులు చేస్తే కళ్ళకింద ఏర్పడిన ముడతలు పోయి వలయాలు తగ్గుముఖం పడతాయి. ర రాత్రిపూట పడుకునేముందు కొద్దిగా ఆల్మండ్ క్రీమ్ను కంటి చుట్టూ రాసి నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే డార్క్ సర్కిల్స్ తగ్గుముఖం పడతాయి. రోజ్వాటర్లో ముంచి దూదిని కళ్లపై పెట్టుకుని ఐదునిమిషాలు విశ్రాంతి తీసుకుంటే మంచిది.

## మెప్పుపొందే వస్త్రధారణ.......!



దుస్తులు ఖరీదుకన్నా వాటి వెరైటీ, అవి సరిగా సరిపోయినట్లు ఉన్నాయో లేదో అనే దానిమీద మీ అందం ఆకర్షణ ఆధారపడుతుంది. దుస్తులు నలుగురు మెచ్చుకునేలా ధరించడం ఒక కళ. నాలుగైదు రకాల డ్రస్లలో అందరిని మెప్పించవచ్చు. నలుగురిని మెచ్చే వస్త్రధారణ ఏవిధంగా ఉంటుందో తెలుసుకుందాం. ఒక చీరకు ఒక మ్యాచింగ్ బ్లౌజ్ అనే పద్ధతి వల్ల వెరైటీ కోల్పోతున్నారు. చీరలను ఎప్పుడూ ఒకేవిధంగా కట్టరాదు. చీరెను ఒక్కొక్కసారి ఒక్కొక్క పద్ధతిలో కట్టడం వల్ల ఒకే చీరను ధరించినా ఆ విషయం ఇతరులకు తెలియదు. పమిటను ఎడమ నుండి కుడికి మార్చడం తలమీదకు పమిట చెంగును తేవడం వంటి విధానాలను నేర్చుకోవచ్చు. పంజాబీ డ్రస్ ధరించే అలవాటు కలవారు ఒక కమీజ్ సరిపోయేలా రెండు మూడు సల్వార్ రంగులు ఎంచుకోవచ్చు. కొన్ని రంగులు ఏ ఇతర రంగుకైనా మ్యాచ్ అవుతాయి. అటువంటి రంగులను కొని వాటితో పాటు వివిధ రంగులు పట్టాలను కొనుక్కుంటే ఎంతో వెరైటీ కనిపిస్తుంది. మనదేశంలో ఉన్న డ్రస్ వెరైటీ మరెక్కడా ఉండదు. కనిపించదు. ఎంబ్రాయిడర్, మిర్రర్ ఎంబ్రాయిడర్, రాజస్థానీ ప్రింట్, గుజరాతీ అద్దకాలు ఆయా చీరలను ఎగ్జిబిషన్ లేదా ప్రత్యేక కౌంటర్ల ద్వారా అమ్మకాలు జరిపినప్పుడు కొనుక్కోవాలి. ఈ దుస్తులలో వెరైటీ కన్పిస్తుంది. పార్టీలకు ఫంక్షన్లకు వెళ్లినప్పుడు కంచి పట్టుచీరెలు ధరిస్తే అందంగా వెరైటీగా ఉంటుంది. చీరలను వెతికి వెతికి కొనుక్కోగలిగితే వెరైటీ ఉంటుంది.



## అల్లరి నరేశ్ ఆ ఒక్కటి అడక్కులో

# జామీ లివర్ పాత్ర ఇదేనట..!

బాలీవుడ్ నుంచి స్టార్ కిడ్స్ టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వడం సాధారణ విషయమే. తాజాగా ఇదే జాబితాలో చేరిపోయింది పాపులర్ బాలీవుడ్ కమెడియన్ జానీలివర్ కూతురు జామీ లివర్. అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్నాడు. జాతిరత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తుంది. కాగా ఈ సినిమాలో జామీ లివర్ పోషిస్తున్న పాత్ర ఏంటనే దానిపై ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం జామీ లివర్ ఇందులో అల్లరి నరేశ్ సోదరిగా కనిపించబోతుందట. తన మాతృభాష అయిన తెలుగు సినిమాలో నటించే అవకాశం రావడం మరిచిపోలేని మైల్‌స్టోన్ అని ఇప్పటికే తన ఆనందాన్ని అందరితో పంచుకుంది జామీ లివర్. కాగా మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్, గ్లింప్స్ వీడియో, టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ అల్లరి నరేశ్ పెళ్లి ప్రయత్నాల నేపథ్యంలో సాగే ఈ సినిమా ఫన్ ఎలిమెంట్స్‌తో వేసవికి వినోదాన్ని పంచడం పక్కా అని ట్రైలర్ చెప్పకనే చెబుతోంది. ఓ 49 సంబంధాలు చూసినా పెళ్లవక 50వ సంబంధం సెట్టవుతుందా..? లేదా ? అని నేను టెన్షన్ పడుతుంటే.. పెళ్లాం.. పిల్లలని వెక్కిరిస్తున్నావేంట్రా.. అంటూ నరేశ్ కామెడీ టచ్‌తో చేస్తున్న సీరియస్ ఫైట్ ఆసక్తి ని పెంచుతోంది. మాలాంటి పెళ్లి కాని వాళ్లకు వీలైతే పెళ్లి సంబంధం చూసి పెట్టమని చెప్పండి.. పెళ్లెప్పుడు పెళ్లెప్పుడు అని దొబ్బేవాడిని లోపలేయించండి.. అంటూ కోర్టులో చీఫ్ జస్టిస్ ముందు అల్లరి నరేశ్ చెప్పే డైలాగ్స్ ఇంప్రెసివ్‌గా సాగుతున్నాయి.



# అప్పుడే పాపులర్ బ్రాండ్

## ప్రమోషన్‌లో స్టార్ హీరో కూతురు..!

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో స్టార్ సెలబ్రిటీలు పాపులర్ బ్రాండ్స్‌ను ప్రమోట్ చేయడం సర్వసాధారణంగా జరిగేదే. అయితే స్టార్ హీరోల కూతుళ్లు కెరీర్ తొలినాళ్లలోనే లీడింగ్ బ్రాండ్స్ ప్రమోషన్‌లో పాల్గొనడం చాలా అరుదైన విషయమే అని చెప్పాలి. కేవలం ఒక్క సినిమా చేసి ఈ జాబితాలోకి వచ్చేసింది బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్ ఖాన్ కూతురు సుహానా ఖాన్. The Archies సినిమాతో డెబ్యూ ఇవ్వగా.. థియేటర్లలో విడుదలవుతుందనుకున్న ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలైంది. ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోకపోయినా సుహానా ఖాన్ నటనపై అందరూ ప్రశంసలు కురిపించారు. కాగా ఈ స్టార్ కిడ్ పాపులర్ సోప్ బ్రాండ్ లక్స్‌కు బ్రాండ్ అంబాడిసర్‌గా వ్యవహరిస్తుందన్న వార్త ఇప్పుడు బీటౌన్‌లో చక్కర్లు కొడుతోంది. గత ఐదు దశాబ్దాలుగా ఇండియన్ సినిమాలోని బడా స్టార్లు మాత్రమే ఈ బ్రాండ్‌ను ప్రమోట్ చేశారు. ఇప్పుడు సుహానా ఖాన్ ఈ అవకాశం కొట్టేయడం టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. ఈ యాడ్ కోసం సుహానా ఖాన్ భారీ మొత్తాన్నే తీసుకుందని ఇన్‌సైడ్ టాక్. ప్రస్తుతం సుజయ్ ఘోష్ డైరెక్షన్‌లో షారుఖ్ ఖాన్ నటిస్తోన్న సినిమాలో కీలక పాత్రలో నటిస్తోంది సుహానా ఖాన్. మొత్తానికి అతితక్కువ టైంలోనే ఎండార్స్‌మెంట్ డీల్స్ చేసుకుంటూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.

# ప్రభాస్ సలార్ 2

## షూటింగ్ షురూ టైం ఫిక్స్.. ఫస్ట్ షెడ్యూల్ వివరాలివే..!

ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ సలార్. ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. ఇప్పటికే సలార్ పార్టు 1 గ్రాండ్‌గా విడుదలై కలెక్షన్ల వర్షం కురిపించింది. ఇప్పుడు అభిమానుల ఫోకస్ అంతా సలార్ 2 పైనే ఉంది. షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా..? అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్ కోసం ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం సలార్ 2 షూటింగ్ మే చివరి వారంలో షురూ కానుంది. రామోజీఫిలిం సిటీలో షూటింగ్ మొదలు కానుండగా.. మొదటి షెడ్యూల్ 10 రోజులపాటు కొనసాగనుందని ఇన్‌సైడ్ టాక్. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌పై వచ్చే సన్నివేశాలను చిత్రీకరించనున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఫస్ట్ పార్టు విషయంలో ప్రేక్షకుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో ప్రశాంత్ నీల్ టీం స్క్రిప్ట్‌లో మార్పులు చేశాడట. అనుకున్న షెడ్యూల్ ప్రకారం షూట్ పూర్తి చేసి 2025 డిసెంబర్‌లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సీక్వెల్‌లో కనిపించబోయే యాక్టర్లతో సినిమా మైండ్‌బ్లోయింగ్‌గా ఉండబోతుందట. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న సలార్ 2 షూటింగ్ షురూ అవడం ఖాయమైనట్టేనని తెలియడంతో ఆనందంలో ఎగిరి గంతేస్తున్నారు అభిమానులు.



# రూ. 10లక్షలు సంపాదించినా.. ఒక్క రూపాయి ట్యాక్స్ కట్టక్కర్లేదు.. అదెలా?




ఆర్థిక భద్రత, భవిష్యత్తు అవసరాల కోసం మనం వివిధ పథకాలలో పెట్టుబడులు పెడుతుంటాం. అవి కాలక్రమీణా పెద్ద మొత్తంగా మారి మనకు చాలా ఉపయోగపడుతుంటాయి. ఇలాంటి పథకాలకు అనేక ప్రోత్సాహకాలు లభిస్తాయి. ముఖ్యంగా ఆదాయపు పన్ను నుంచి మినహాయింపులు వర్తిస్తాయి. వీటిలో పొదుపు చేయడం ద్వారా డబ్బుకు భద్రతతో పాటు పన్ను తగ్గింపులతో అదనపు లబ్ధి చేకూరుతుంది. ఇలాంటి ఎన్ పీఎస్ పథకంతో పాటు పన్ను తగ్గింపులకు ఉపయోగపడే వివిధ మార్గాలను తెలుసుకుందాం. నేషనల్ పెన్షన్ స్కీమ్.. నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్ పీఎస్) అనేది దీర్ఘకాల పదవీ విరమణ పథకం. దీని ద్వారా మీకు మంచి ఆదాయం లభించడంతో పాటు ఆదాయపు పన్నులపై డబ్బును ఆదా చేసుకోవడానికి వీలుంటుంది. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్డీఏ), కేంద్ర ప్రభుత్వం సంయుక్తంగా ఎన్ పీఎస్ అనే దీర్ఘకాలిక పదవీ విరమణ పథకాన్ని అభివృద్ధి చేశాయి. సైనిక దళాలలో ఉన్నవారికి మినహా ప్రభుత్వ, ప్రైవేట్, అసంఘటిత రంగాలలోని ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది.

ప్రయోజనాలు ఇవే.. నేషనల్ పెన్షన్ సిస్టమ్ ద్వారా వివిధ ప్రయోజనాలు లభిస్తాయి. ఈ క్రింద తెలిపిన విధంగా లాభాలను పొందవచ్చు. 1961 ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ ప్రకారం రూ. 1.50 లక్షల వరకూ ఎన్ పీఎస్ చెల్లింపులు పన్ను నుంచి మినహాయిస్తారు.

టైర్-1 ఎన్ పీఎస్ ఖాతాదారులు సెక్షన్ 80సీసీడీ (1బి) కింద రూ. 50 వేల అదనపు మినహాయింపునకు అర్హులు.

పైన తెలిపిన రెండు విధానాలలో రూ.2 లక్షల వరకూ ఎన్ పీఎస్ విరాళాలపై పన్ను ఉండదు.

**ఉదాహరణకు..**

ఎన్ పీఎస్ విరాళాలతో మీకు ఆదాయపు పన్ను ప్రయోజనాలు లభిస్తాయి. అయితే మరిన్ని ఉపయోగాలు పొందేందుకు వివిధ మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా మీ పన్ను చెల్లింపులు సున్నాకు చేరుకుంటాయియూ. అంటే వందశాతం మినహాయింపు లభిస్తుంది. ఉదాహరణకు మీ స్థూల జీతం ఏడాదికి రూ.పది లక్షలు అయితే, ఎన్ పీఎస్ చెల్లింపులతో పాటు, వివిధ మార్గాలు మీ పన్నును సున్నాకి తగ్గిస్తాయి. వాటి వివరాలు కింద తెలుసుకుందాం.

## షుగర్ లేని స్వీట్లు..!

### ఈ ఐడియా వారి జీవితాన్నే మార్చేసింది.. ఏకంగా రూ. కోట్లు సంపాదించి పెడుతోంది




ప్రపంచవ్యాప్తంగా మధుమేహం ఒక ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది. మన దేశంలో చాలా వేగంగా విస్తరిస్తోంది. సహజంగా మన దేశంలో ప్రజలకు స్వీట్లంటే మమకారం ఎక్కువ. పండగలు, శుభకార్యాలు తదితర ఏ సందర్భమైనా స్వీట్ లేనిదే పని జరగదు. కానీ షుగర్ లేదా డయాబెటిక్ వస్తే ముందు స్వీట్లకు దూరమవుతారు. ఈ విషయం మనసికంగా ఇబ్బందిని కలిగిస్తుంది. ఈ సమస్యకు చక్కెర రహిత స్వీట్లు పరిష్కారం చూపాయి. షుగర్ ఫ్రీ స్వీట్లు తయారు చేస్తూ ఆ దంపతులు రూ.కోట్లు సంపాదిస్తున్నారు. ఉన్నత ఉద్యోగాలను వదిలేసి వ్యాపారంలో రాణిస్తున్నారు. ఆర్టిన్సీ బ్రాండ్ తో వీరు తయారు చేస్తున్న స్వీట్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. రూ. 25 లక్షలతో ప్రారంభమైన వ్యాపారం రూ. 4.4 కోట్లకు చేరింది.

**మధుమేహం ప్రధాన సమస్య..**

ప్రపంచవ్యాప్తంగా మధుమేహం ఒక ప్రధాన ఆరోగ్య సమస్యగా మారింది. మన దేశంలో చాలా వేగంగా విస్తరిస్తోంది. సహజంగా మన దేశంలో ప్రజలకు స్వీట్లంటే మమకారం ఎక్కువ. పండగలు, శుభకార్యాలు తదితర ఏ సందర్భమైనా స్వీట్ లేనిదే పని జరగదు. కానీ షుగర్ లేదా డయాబెటిక్ వస్తే ముందు స్వీట్లకు దూరమవుతారు. ఈ విషయం మనసికంగా ఇబ్బందిని కలిగిస్తుంది. ఈ సమస్యకు చక్కెర రహిత స్వీట్లు పరిష్కారం చూపాయి. షుగర్ బాధితులతో పాటు మామూలు వారు సైతం వీటిపై ఆసక్తి చూపుతున్నారు.

**షుగర్ ఫ్రీ స్వీట్లు..**

బెంగళూరుకు చెందిన ఆర్తి లక్ష్మణ్, సుమిత్ రస్తోగి దంపతులు ఈ చక్కెర రహిత ఐస్ క్రీం, స్వీట్స్ బ్రాండ్ ను ఏర్పాటు చేశారు. ఆర్టిన్సి(%ూతీఱఅఎఱ%) జీరో షుగర్ పేరుతో రుచికరమైన డెజర్టలను తయారు చేస్తున్నారు. వీటిని ల్యాబ్ లో పరిక్షించి, పూర్తి షుగర్ రహితమైనవని నిర్ధారించారు. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ స్వీటెనర్‌తో అదనపు సహజ స్టెవియా మిశ్రమంతో వీటిని తయారు చేస్తున్నారు. షుగర్ ఫ్రీ స్వీట్ల వ్యాపారం కోసం ఆర్తి, సుమిత్ దంపతులు తమ అధిక జీతం వచ్చే ఉద్యోగాలను వదిలేశారు. షార్క్ ట్యాంక్ సీజన్ 3లో వారి ఉత్పత్తిని పిచ్ చేసిన వీరు బాగా పాపులర్ అయ్యారు.

**తీపిపై మమకారం..**

ఆర్తి లక్ష్మణ్, సుమిత్ రస్తోగి కుటుంబాలలో మూడు తరాలుగా మధుమేహం ఉంది. వీరిద్దరూ 2012లో ప్రీ డయాబెటిక్‌గా నిర్ధారణ అయ్యారు. కానీ స్వీట్లు అంటే వారికి చాలా ఇష్టం. మధుమేహం కారణంగా వాటికి దూరం కావాల్సి వచ్చింది. దీంతో చక్కెర రహిత స్వీట్ల కోసం వెతకడం ప్రారంభించారు. మార్కెట్లో అవి పరిమితంగా ఉండడంతో నిరాశ చెందారు. అనేక ప్రయత్నాలు చేసి ఆర్టిన్సి బ్రాండ్ తో డయాబెటిక్ ఫ్రెండ్లీ స్వీట్‌లను తయారు చేస్తున్నారు.

**అనేక ప్రయత్నాలు..**

ఆర్తి ఒక ప్రముఖ కంపెనీలో హెచ్‌ఆర్‌గా పనిచేసేవారు. ఆమె ప్రీ డయాబెటిక్ గా నిర్ధారణ అయిన తర్వాత చక్కెర లేని డెజర్టలతో ప్రయోగాలు చేయడం, వివిధ రకాల చక్కెర రహిత ఉత్పత్తులను తయారు చేయడం ప్రారంభించారు. ఆమె వినికిడి లోపంతో కూడా బాధపడేవారు. 2012లో కౌంటర్‌టాప్ ఐస్ క్రీం మెషీన్‌ను కొనుగోలు చేశారు. ఆన్‌లైన్‌లో లభించే వంటకంతో స్వీట్లను తయారు చేయడం మొదలుపెట్టారు. అలా ప్రయత్నించి 2015 నాటికి చక్కెరను ఉపయోగించకుండా ఒక వంటకాన్ని అభివృద్ధి చేశారు. దానితో కేక్‌లు, కుకీలు తయారు చేశారు. షుగర్ ఫ్రీ స్వీట్లకు మార్కెట్ లో ఉన్న అవకాశాన్ని గుర్తించారు.

**రూ.25 లక్షల పెట్టుబడి..**

వ్యాపారాన్ని విస్తరించాలనే ఉద్దేశంతో ఈ దంపతులు తమ ఉద్యోగాలను వదిలివేయాలని నిర్ణయించుకున్నారు. అదే తమ ఆదాయ వనరుగా మార్చుకున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న ఎండలు..

### ఎండల్లో కార్లల్లో ఆ జాగ్రత్తలు తప్పనిసరి



భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వేడి గాలులు వేధిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు చూస్తుంటే రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎంత కఠినంగా ఉండబోతున్నాయో ఊహించకోవచ్చు. వేడి నుంచి ఉపశమనానికి ఏసీ ఆన్‌లో ఉంచడం నుండి ఎక్కువ నీటిని తీసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా చెమట నుంచి రక్షణకు అనేక సార్లు స్నానాలు చేస్తూ ఉంటాం. పెరుగుతున్న వేడిని తట్టుకోవడానికి మనం ఎన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామో? అలానే మనం వాడే కార్ల విషయంలో కూడా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలో అనేక ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయి. భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వేడి గాలులు వేధిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు చూస్తుంటే రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎంత కఠినంగా ఉండబోతున్నాయో ఊహించకోవచ్చు. వేడి నుంచి ఉపశమనానికి ఏసీ ఆన్‌లో ఉంచడం నుండి ఎక్కువ నీటిని తీసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా చెమట నుంచి రక్షణకు అనేక సార్లు స్నానాలు చేస్తూ ఉంటాం. పెరుగుతున్న వేడిని తట్టుకోవడానికి మనం ఎన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామో? అలానే మనం వాడే కార్ల విషయంలో కూడా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎండల నుంచి కార్లను రక్షించడానికి పలు చిట్కాలను చెబుతున్నారు. నిపుణ్నులు సూచించే ఆ చిట్కాల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. కారు ఏసీ పనితీరు పగటిపూట ఉష్ణోగ్రత దాదాపు 40 డిగ్రీల సెల్సియస్‌గా ఉన్నప్పుడు, కారు ఏసీ పని చేయనప్పుడు మీరు డ్రైవ్ చేయాల్సి వస్తే అది ఎలా ఉంటుందో ఊహించండి. కాబట్టి ఎండల్లో ముందుగా కారు ఏసీ సరిగ్గా పని చేస్తుందో? లేదో? నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. మీరు మీ ఇంట్లో ఏసీని శుభ్రం చేసినట్లే కారు ఏసీలోని ఎయిర్ ఫిల్టర్ను కూడా శుభ్రం చేయాలి. చాలా సార్లు కారుకు సంబంధించిన ఏసీ ఎయిర్ ఫిల్టర్ ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతుంది. దీని ఫలితంగా శీతలీకరణ లేకపోవడం లేదా పనిచేయకపోవడం ఆగిపోతుంది. అందువల్ల కారు ఏసీను తరచుగా శుభ్రం చేయాలి.

**ముఖ్యంగా చెమట నుంచి రక్షణకు అనేక సార్లు స్నానాలు చేస్తూ ఉంటాం.**

పెరుగుతున్న వేడిని తట్టుకోవడానికి మనం ఎన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నామో? అలానే మనం వాడే కార్ల విషయంలో కూడా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలో అనేక ప్రాంతాల్లో ఎండలు మండిపోతున్నాయి. ముఖ్యంగా చెమట నుంచి రక్షణకు అనేక సార్లు స్నానాలు చేస్తూ ఉంటాం. పెరుగుతున్న వేడిని తట్టుకోవడానికి మనం ఎన్ని రక్షణ చర్యలు తీసుకుంటున్నావెూ? అలానే మనం వాడే కార్ల విషయంలో కూడా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎండల నుంచి కార్లను రక్షించడానికి పలు చిట్కాలను చెబుతున్నారు. నిపుణ్నులు సూచించే ఆ చిట్కాల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయి. భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వేడి గాలులు వేధిస్తున్నాయి. ప్రస్తుతం ఎండలు చూస్తుంటే రాబోయే రోజుల్లో పరిస్థితులు ఎంత కఠినంగా ఉండబోతున్నాయో ఊహించకోవచ్చు. వేడి నుంచి ఉపశమనానికి ఏసీ ఆన్‌లో ఉంచడం నుండి ఎక్కువ నీటిని తీసుకుంటూ ఉంటారు.

## భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు..!

### దేశీయ ఎగుమతులకు దెబ్బే: ఎఫ్ఐఈవో



**న్యూఢిల్లీ :** భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు.. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో దేశీయ ఎగుమతుల్ని ప్రభావితం చేయవచ్చని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్ఐఈవో) ఆందోళన వ్యక్తం చేసింది. ఆయా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్తకర పరిస్థితులు.. అంతర్జాతీయ మార్కెట్‌లోని డిమాండ్‌ను దెబ్బ తీయవచ్చని ఎఫ్ఐఈవో డైరెక్టర్ జనరల్ అజయ్ సహాయ్ అభిప్రాయపడ్డారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం.. అంతర్జాతీయ అనిశ్చితికి దారి తీసిందని, ఇప్పటికే గత ఆర్థిక సంవత్సరం (2023-24) భారతీయ ఎగుమతులు తగ్గాయని గుర్తుచేశారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోల్చితే దిగుమతులు 3.11 శాతం పడిపోయి 437 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. దిగుమతులూ 8 శాతం పతనమై 677.24 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు తాజాగా తెలియజేశారు. 'అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ రకమైన విపత్కర పరిస్థితులు ఇలాగే కొనసాగితే.. తప్పక డిమాండ్ పడిపోతుంది. ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికం గణాంకాల్లోనే అది కనిపించవచ్చు' అని అజయ్ సహాయ్ అన్నారు. కాగా, భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితులతోపాటు అధిక ద్రవ్యోల్బణం, పెరిగిన వడ్డీరేట్లు కూడా డిమాండ్ మందగమనానికి కారణమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రాబోయే రోజుల్లో ఐరోపా దేశాల్లో ఈ మందగమనం తీవ్రత ఎక్కువగా ఉండొచ్చన్నారు. ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ప్రభావంపై అజయ్ మాట్లాడుతూ.. భారత్ నుంచి యూఏఈ, ఇరాన్‌లకు వెళ్లే ఇంజినీరింగ్ ఉత్పత్తులకు డిమాండ్ పడిపోవచ్చని చెప్పారు. ఆభరణాల ఎగుమతులకూ ఇబ్బందేనన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ రంగాల్లోని వ్యాపార, పారిశ్రామిక వర్గాలకు ద్రవ్యపరమైన దన్నునివ్వాలన్నారు. ప్రధానంగా ఎగుమతిదారులకు వడ్డీ రాయితీలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదిలావుంటే భారత్ నుంచి ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్, టెలీకమ్యూనికేషన్, మెషినరీ, ఆటో, ఫార్మా, మెడిసిన్, డయాగ్నోస్టిక్స్ వంటి సాంకేతిక, నైపుణ్య ఆధారిత రంగాల ఎగుమతులు 2030 నాటికి లక్ష కోట్ల డాలర్ల మార్కును తాకగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అయితే దుస్తులు, పాదరక్షలు, రత్నాలు-ఆభరణాల వంటి కార్మిక శక్తి ఆధారిత రంగాల వాటా దేశీయ ఎగుమతుల్లో పడిపోతున్నదని ఒకింత ఆందోళన వెలిబుచ్చారు.

## ఏడాదిలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే లాభమా? నష్టమా? వడ్డీ రేటు ఎలా ఉంటుంది?

స్వల్పకాలిక ఎఫ్‌డీలు అనేక ప్రయోజనాలు కలిగి ఉంటాయి. వాటిల్లో ఫ్లెక్సిబిలిటీ, లిక్విడిటీ ప్రధానమైనవి. చాలా సంవత్సరాల పాటు నగదును లాక్ చేసే దీర్ఘకాలిక ఎఫ్‌డీల వలె కాకుండా, స్వల్పకాలిక ఎఫ్‌డీలు పెట్టుబడిదారులను చాలా వేగంగా నిధులను ఉపసంహరించుకోవడానికి అనుమతిస్తాయి. ఈ లిక్విడిటీ ఫీచర్, ప్రణాళికాబద్ధమైన ఖర్చులు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేందుకు వీలు కల్పిస్తుంది.

సురక్షిత పెట్టుబడి పథకాలలో ముందు వరుసలో ఉండేవి ఫిక్స్‌డ్ డిపాజిట్లు(ఎఫ్‌డీలు). ఇవి మార్కెట్లో అత్యంత ప్రజాదరణ పొందినవి. వీటిల్లో కచ్చితమైన రాబడికి భరోసా ఉంటుంది కాబట్టి అందరూ వీటిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇష్టపడతారు. స్థిరమైన వడ్డీతో సీనియర్ సిటీజెన్స్‌కు అదనపు ప్రయోజనాలు కూడా ఉంటుండటంతో ఇవి మంచి ఆప్షన్‌గా ఉంటున్నాయి. అంతేకా ఈ ఫిక్స్‌డ్ డిపాజిట్లు దీర్ఘకాలిక పథకంగానూ ఉపయోగపడుతుంది. అదే సమయంలో స్వల్పకాలికంగా వినియోగించుకోవచ్చు. సాధారణంగా ఒక ఎఫ్‌డీ ఒక సంవత్సరం మెచ్యూరిటీ వ్యవధితో ఉంటుంది.



## జాతీయ, రాష్ట్రస్థాయి పార్టీలకు ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు




న్యూఢిల్లీ: ఎన్నికల అనంతర సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చుతామంటూ ఆశచూపి, ఓటర్ల పేర్లను ప్రైవేటుగా నమోదు చేసుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలంటూ రాజకీయ పార్టీలను కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ఆదేశించింది. ప్రకటనలు, సర్వేలు లేదా యాప్ ద్వారా ఇలాంటి నమోదుకు సంబంధించిన కార్యకలాపాలను ఆపివేయాలని దేశంలోని అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి పార్టీలను ఈసీ కోరింది. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం ఈ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల అనంతర ప్రయోజనాల వాగ్దానాన్ని ప్రోత్సహిస్తే ఓటర్లు, వాగ్దానం చేసినవారి మధ్య ఇచ్చిపుచ్చుకునే అవగాహన ఏర్పడుతుందని, ఇది ఎన్నికల ప్రక్రియ సమగ్రతను దెబ్బతీస్తుందని ఎన్నికల సంఘం వ్యాఖ్యానించింది.

ఈ విధానం ఓటర్లు, వాగ్దానం చేసే వ్యక్తుల మధ్య రాజీకి దారితీయవచ్చునని పేర్కొంది. సాధారణ ఎన్నికల వాగ్దానాలకు అనుమతి ఉన్నప్పటికీ.. పథకాల ఆశచూపి ఇప్పుడే ఓటర్ల పేర్లు నమోదు చేసుకుంటే నిజమైన సర్వేలు, రాజకీయ లబ్ధి చేకూర్చే పక్షపాత ప్రయత్నాల మధ్య వ్యత్యాసం అస్పష్టంగా మారుతుందని ఎన్నికల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.

# 400 సీట్ల రేసులో ముందంజలో మోడీ

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం చెందుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన అమిత్ షా భారత్ జోడో యాత్రతో తన పార్టీ ప్రచారాన్ని ప్రారంభించిన రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఢూండో(వెదుకులాట) యాత్రతో దాన్ని ముగిస్తారంటూ ఎద్దేవా చేశారు. గురువారం నాడిక్కడ ఆయన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ తమ ఓటు బ్యాంకు పోతుందన్న భయంతోనే రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అయోధ్యలో జరిగిన రామాలయ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరుకాలేదని ఆరోపించారు. అహంకారపూరిత కూటమికి చెందిన యువరాజు(రాహుల్) తన ఎన్నికల ప్రచారాన్ని భారత్ జోడో యాత్రతో మొదలు పెట్టారని, జూన్ 4న(ఓట్ల లెక్కింపు రోజు) అది కాంగ్రెస్ వెదుకులాట యాత్రతో ముగుస్తుందని అమిత్ షా వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల మొదటి రెండు దశలలో కాంగ్రెస్ ఆచూకీ లేదని, సెంచరీని(100) సాధించిన ప్రధాని నరేంద్ర మోడీ 400 రేసులో(సీట్లు) ఆధిక్యంలో ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఇది ఉగ్రవాదం, నక్సలిజం అంతానికి, భారత్‌ను తృతీయ ఆర్థిక శక్తిగా మార్చేందుకు జరుగుతున్న ఎన్నికలని ఆయన తెలిపారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షమైన సమాజ్‌వాది పార్టీపై ఆయన విమర్శలు గుప్పించారు. వారసత్వ రాజకీయాలను ఆ పార్టీ పెంచిపోషిస్తున్నదంటూ ఆయన ఆరోపించారు. ఆ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తన కుటుంబ సభ్యులు నలుగురికి ఈ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చారని ఆయన తెలిపారు. కన్నౌజ్ నుంచి అఖిలేష్ పోటీ చేస్తుండగా ఆయన భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి నుంచి పోటీ చేస్తున్నారని, ఆయన కుటుంబ సభ్యులు అక్షయ్ యాదవ్, ఆదిత్య యాదవ్, ధర్మేంద్ర యాదవ్ ఫిరోజాబాద్, బుదౌన్, ఆజంగఢ్ నుంచి పోటీ చేస్తున్నారని అమిత్ షా తెలిపారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన వేరే యువకులకు టికెట్లు ఇచ్చి బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. గత 70 ఏళ్లు రామాలయ నిర్మాణాన్ని కాంగ్రెస్ అడ్డుకుంటుండగా బిజెపి ఆ లక్ష్యాన్ని సాధించిందని ఆయన చెప్పారు. ప్రధాని మోడీని రెండవసారి ఎన్నుకున్న తర్వాత ఐదేళ్లలోనే అయోధ్య కేసు గెలవడం, ఆలయానికి భూమి పూజ, ఆలయ ప్రాణ ప్రతిష్ఠ పూర్తయిపోయాయని అమిత్ షా వివరించారు. ఆలయ ప్రాణప్రతిష్ఠ మహోత్సవానికి రావలసిందిగా ఆలయ ట్రస్టు అకిలేష్ యాదవ్, డింపుల్, రాహుల్, ప్రియాంకలను ఆహ్వానించినప్పటికీ ఓట్ల బ్యాంకు భయంతో వారు రాలేదని ఆయన ఆరోపించారు. వారి ఓటు బ్యాంకు ఎవరో మీ అందరికీ తెలుసని ఆయన చెప్పారు. జమ్మూ కశ్మీరులో 370వ అధికరణను రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ ప్రజలకు కశ్మీరుతో పనేమిటని కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశ్నిస్తున్నారని, బరేలికి చెందిన చిన్న పిల్లవాడు సైతం దేశం కోసం ప్రాణత్యాగం చేయడానికి సిద్ధపడతాడని ఆయన అన్నారు. కశ్మీరులో మన త్రివర్ణపతాకం ఎగురుతోందని ఆయన తెలిపారు. పుల్వామా దాడి అనంతరం జరిగిన సర్జికల్ స్ట్రైక్‌ను ప్రస్తావిస్తూ గత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో అటువంటి చర్యలకు ప్రతీకార చర్యలు ఉండేవి కావని, ఎవరైనా దేశంలోకి చొరబడి బంబు పేలుళ్లు సృష్టించవచ్చని అమిత్ షా ఆరోపించారు. ఉగ్రవాదులను ఏరివేయడానికి పాకిస్తాన్ లోపలే సర్జికల్ స్ట్రైక్ చేశామని ఆయన అన్నారు. 130 కోట్ల మంది ప్రజలకు కొవిడ్ వ్యాక్సినేషన్ నిర్వహించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన చెప్పారు. 2017 వరకు ఉత్తర్ ప్రదేశ్ మత ఘర్షణలతో అట్టుడికిపోయేదని, యోగి ఆదిత్యనాథ్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని ఘర్షణల రహితంగా



మార్చి పశ్చిమ యుపి నుంచి ప్రజల వలసలను ఆపారని ఆయన చెప్పారు. యోగి పాలనలో గూండాలు, రౌడీ మూకల వలసలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. సమాజ్‌వాది పార్టీ పాలనలో ఉత్తర్ ప్రదేశ్‌లోని ఫ్యాక్టరీలు నాటు తుపాకులు తయారు చేసేవని, కాని ఇప్పుడు పాకిస్తాన్‌పై ప్రయోగించడానికి యుద్ధ ట్యాంకులు, క్షిపణులు తయారు చేస్తున్నాయని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్ష ఇండియా కూటమి అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతోందని, ముఖ్యమంత్రి పదవిని అఖిలేష్ యాదవ్ ఆశిస్తుంటే ప్రధానిగా రాహుల్‌ను చూడాలని సోనియా కోరుకుంటున్నారని, తమ కుటుంబ సభ్యులను ప్రధానిగా, ముఖ్యమంత్రిగా చేయడం కోసం వారంతా బిజీగా ఉంటే పేద ప్రజల సంక్షేమాన్ని పట్టించుకునే తీరిక వారికి ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మే 7న బరేలిలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి.

### 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యం

# రాహుల్ సంచలన ఆరోపణ

శివమొగ్గ : మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. దాదాపు 400 మంది మహిళలపై ప్రజ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని , వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు . అటువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మోస్ట్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. " ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి , వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార సంఘటన. ఓట్ల గురించి వాళ్లు (బీజేపీ కూటమి)అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బీజేపీకి చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోడీ , అమిత్‌షా సహా బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంపీ



ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్ఎల్ఏ రేవణ్ణపై లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ ) ఏర్పాటు చేసింది. కేసు విచారణకు హాజరు కావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తు బృందం , ఆయనపై తాజాగా లుక్‌అవుట్ నోటీస్ జారీ చేసింది.

# తిరుమలలో కుమ్మేసిన వర్షం...

## భక్తులకు ఉష్ణతాపం నుంచి ఉపశమనం

తిరుమల : ఏపిలో ఎండలు మండిపోతున్నాయి. ఎక్కడి చూసినా దాదాపు 45 డిగ్రీల ఉష్ణోగ్రతతో జనాలను ఠారెత్తిస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి కొలువై ఉండే తిరుమలలో భారీ వర్షం కురిసింది. భారీ ఎండలతో కొన్ని రోజులుగా అల్లాడిపోతున్న భక్తులు ఒక్కసారిగా కురిసిన వర్షంతో ఉపశమనం పొందారు. ఉదయం నుంచి కూడా తిరుమలలో వాతావరణం కొంత చల్లగానే ఉంది. మధ్యాహ్న సమయానికి వాతావరణం పూర్తిగా మారిపోయి అరగంట సేపు జోరు వాన కురిసింది. ఈ వర్షంతో తిరుమల చల్లగా



మారిపోయింది. మరోవైపు, కొండపై భారీ వర్షం కురిసినప్పటికీ.. కింద తిరుపతిలో వర్షం లేకపోవడం గమనార్హం.

## ఏపీలో 46,389 పోలింగ్ కేంద్రాలు.. ఓటర్ల వివరాలివే : సీఈఓ

ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని మొత్తం ఓటర్లకు సంబంధించిన వివరాలను ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా గురువారం వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో 65,707 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. ఇక ఈ ఎన్నికల కోసం మొత్తం 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ముఖేశ్ కుమార్ మీనా వివరించారు. ఒక్కో కేంద్రంలో 1500 మంది ఓట్లు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల సంఖ్య అంతకంటే పెరిగినప్పుడు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని 224 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల కోసం ఈసీకి ప్రతిపాదనలు పంపామన్నారు.




**64 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్...**

రాష్ట్రంలో 12,438 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో 64 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఉంటుందన్నారు. 14 నియోజకవర్గాల్లో పూర్తిగా వెబ్‌కాస్టింగ్ చేయాలని పర్యవేక్షకుల నుంచి సిఫార్సులు అందాయన్నారు. ఇందులో మాచర్ల, గురజాల, వినుకొండ, పెదకూరపాడు, ఒంగోలు, ఆళ్లగడ్డ, తిరుపతి, చంద్రగిరి, పుంగనూరు, పీలేరు, విజయవాడ సెంట్రల్, పలమనేరు, రాయచోటి, తంబళ్లపల్లి శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ఇక, ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని.. పోలింగ్ కేంద్రాల వద్ద మెడికల్ కిట్ లు కూడా ఏర్పాటు చేస్తున్నామని, నీడ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు.

# 200 సీట్లు దాటడం బిజెపికి సవాలే

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల కోసం అధికార బిజెపి పెట్టుకున్న లక్ష్యాన్ని కాంగ్రెస్ నాయకుడు, తిరువనంతపురం సిట్టింగ్ అభ్యర్థి శశి థరూర్ గురువారం ఎద్దేవా చేశారు. బిజెపి చెప్పుకుంటున్న 400(సీట్లు)కి పైనే ఒక జోక్. 300కిపైనే అసాధ్యం..200కి పైనే ఒక సవాలు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో అధికార పార్టీ ఓటమి ముందుగానే నిర్ణయమైపోయిందని ఆయన చెప్పారు. పిటిఐ వార్తాసంస్థ ప్రధాన కార్యాలయంలో ఎడిటర్లతో ఆయన మాట్లాడుతూ కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో బిజెపికి ఒక్క సీటు కూడా దక్కదని జోస్యం చెప్పారు. దక్షిణాదిలో బిజెపి విజయావకాశాలు 2019 కన్నా తక్కువగా ఉంటాయని ఆయన అంచనా వేశారు.

ఏప్రిల్ 26న పోలింగ్ జరిగిన తిరువనంతపురంలో బిజెపి అభ్యర్థి, కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖరన్, సిపిఐ పి రవీంద్రన్ నుంచి ముక్కోణపు పోటీని ఎదుర్కొంటున్న శశి థరూర్ తాను మంచి మెజారిటీతో గెలవనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే ఈ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగవసారి గెలిచిన రికార్డును ఆయన సొంతం చేసుకుంటారు. తిరువనంతపురంలో రెండు నెలలపాటు విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఢిల్లీకి తిరిగి వచ్చిన శశి థరూర్ ఇక తన దృష్టిని ఇతర రాష్ట్రాలలో పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారంపై సారించనున్నారు. రెండు దశల ఎన్నికలు పూర్తయిన నేపథ్యంలో కాంగ్రెస్, ఇండియా కూటమి విజయావకాశాలు ఎలా కనిపిస్తున్నాయన్న ప్రశ్నకు ఇప్పటి వరకు 190 సీట్లకు ఎన్నిక జరిగిందని, తనకు అందుతున్న సమాచారం మేరకు తమకే అనుకూలంగా ఉందని ఆయన చెప్పారు.

తమకు అనుకూలంగా ప్రభంజనం వీస్తోందని తాను అనడం లేదని, కాని కేంద్రంలోని ప్రభుత్వానికి అనుకూలంగా కూడా పరిస్థితి లేదని ఆయన అభిప్రాయపడ్డారు. 2014, 2019 ఎన్నికలకు, ఇప్పటి ఎన్నికలకు మధ్య తేడా ఏమిటంటే ఆ ఎన్నికల్లో బిజెపి ఓటర్లలో ఉన్న భావోద్వేగం ఇప్పుడు కనిపించడం లేదని చాలామంది ఎన్నికల విశ్లేషకులు



భావిస్తున్నారని థరూర్ చెప్పారు. ఇప్పటి వరకు ఓటింగ్ పూర్తయిన హిందీ మాట్లాడే రాష్ట్రాలలో పరిస్థితి ఆశాజనకంగా ఉందని కాంగ్రెస్ సభ్యులు భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ ఎన్నికల్లో ఊహించిన దాని కన్నా అధికంగానే ముందంజలో ఉన్నామని తాను చెప్పగలనని ఆయన అన్నారు. ఇంకా ఐదు దశల ఎన్నికలు జరగవలసి ఉందని ఆయన చెప్పారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్‌కు, ఇండియా కూటమికి ఎన్ని సీట్లు వస్తాయని అంచనా వేస్తున్నారన్న ప్రశ్నకు ఒక క్రికెట్ అభిమానిగా తాను స్కోరు గురించి జోస్యం చెప్పనని, విజాయలను మాత్రమే జోస్యం చెబుతానని ఆయన చమత్కరించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలను బట్టి చూస్తే ఎన్‌డి ప్రభుత్వం మైజారిటీని కోల్పోయే అవకాశాలే అధికంగా కనిపిస్తున్నాయని, బిజెపి మెజారిటీని కోల్పోతోందని ముందుగానే అందరూ నిర్ణయానికి వచ్చేశారని ఆయన వ్యాఖ్యానించారు. ఆరు రాష్ట్రాలలో బిజెపి అన్ని సీట్లను గెలుచుకుందని, మూడు రాష్ట్రాలలో ఒక సీటు తప్ప అన్నీ గెలుచుకుందని, రెండు రాష్ట్రాలలో రెండు సీట్లు తప్ప అన్నిటినీ గెలుచుకుందని, అయితే ఇది ఈ సారి సాధ్యం కాదని ఆయన అంచనా వేశారు. హర్యానాలో కాంగ్రెస్ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేదని, అయితే ఈసారి ఐదు నుంచి ఏడు సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంటుందని సర్వేలు చెబుతున్నాయని ఆయన తెలిపారు. కర్నాటకలో గత ఎన్నికల్లో ఒక సీటును మాత్రమే కాంగ్రెస్ గెలుచుకుందని, కాని ఈ సారి 10 నుంచి 17 స్థానాలు, కొందరైతే 20 సీట్లు గెలుచుకునే అవకాశం ఉందని చెబుతున్నారనని ఆయన తెలిపారు. గత ఎన్నికల్లో మంచి విజయాలు దక్కించుకున్న రాష్ట్రాలలో సైతం బిజెపి ఈ సారి చాలా సీట్లను కోల్పోయే అవకాశం ఉందని సర్వేలు అంచనా వేస్తున్నాయని ఆయన వివరించారు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే 200 సీట్లు దాటడం బిజెపికి సవాలుగా మారనున్నదని ఆయన చెప్పారు. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి ఒక్క సీటు కూడా గెలిచే అవకాశం లేదని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణలో గత ఎన్నికల్లో కొన్ని సీట్లు గెలుచుకున్న బిజెపి ఈసారి వాటిని కాపాడుకేనేందుకు పోరాడుతోందని ఆయన వ్యాఖ్యానించారు.

## వేధింపుల కేసులో నిందితులకు ఆరు రోజుల శిక్ష



హైదరాబాద్: యువతులను, మహిళలను వేధింపులకు గురిచేస్తున్న ఐదుగురు నిందితులకు ఆరు రోజుల జైలు శిక్ష, రూ.200 జరిమానా విధిస్తూ నాంపల్లి కోర్టు గురువారం తీర్పు చెప్పింది. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీటీమ్స్‌కు పలువురు బాధితులు ఫిర్యాదు చేశారు. తమను వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన షీటీమ్స్ పోలీసులు విచారణ చేసి నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ప్రభుత్వ మాజీ న్యాయవాది ఎ. సంజయ్‌కుమార్ ఉన్నారు. న్యాయవాది తనను కోర్టులో గత కొంత కాలం నుంచి వేధిపులకు గురిచేస్తున్నాడని షీటీమ్స్‌కు ఫిర్యాదు చేసింది. కోర్టులో పల బయట తనను శారీరకంగా కలిసేందుకు ఒప్పుకోవాలని వేధింపులకు గురిచేస్తున్నాడు. నిందితుడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న షీటీమ్స్ పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చారు. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో న్యాయవాదిపై కేసు నమోదు చేసిన పోలీసులు అరెస్టు చేశారు. బాధితులు వేధింపులపై షీటీమ్స్ హెల్ప్‌లైన్ నంబర్ 9490616555కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని లేకుంటే వాట్సాప్‌లో మెసేజ్ చేయవచ్చని కోరారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com